WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం 19 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 232
పేజీలు: 08 | వెల: రూ.2:00

ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి

నెక్స్ట్ జరేషన్ రిఫార్మ్స్‌పై మోడీ దృష్టి
అత్యవసరంగా పలువురు మంత్రులతో సమావేశం
ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఇండియా నెక్స్ జనరేషన్ రిఫామ్స్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో

మిగతా 2 లో..

2040 నాటికి చంద్రుడిపై అడుగు

- జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం
- లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో

మిగతా 3 లో..

ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు.

మిగతా 3 లో..

దంచి కొడుతున్న వానలు

భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

- నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం
- మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు
- ములుగు ఏజెన్సీలో నిండిన లక్నవరం చెరువు
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక
- ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలం
- సముద్రాన్ని తలపిస్తున్న జిల్లా కేంద్రం
- ఇళ్లలోకి నీరు చేరడంతో జనం యాతన
- భారీ వర్షాలు కురిసే ఛాన్స్.. రెడ్ అలర్ట్ జారీ
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్18(సాక్ష్యం): భారీ వర్షాలతకు తోడు ఎగవ నుంచి వస్తున్న వరదతో నిజామబాద్ జిల్లాలోని శ్రీరామ్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1088 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 72.23 టీ-ఎంసీలుగా నమోదైంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద జగిత్యాల జిల్లా వాసులు గల్లంతయ్యారు.

మిగతా 2 లో..

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

- బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బీసీ రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపన

హైదరాబాద్, ఆగస్ట్18(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన

మిగతా 2 లో..

భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్,ఆగస్ట్ 18(సాక్ష్యం): భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు..

మిగతా 2 లో..

సీఈసీపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

- కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన
- బీహార్ వ్యవహారంపై సమాధానం లేని సిఇసి
- దాటవేత, ఎదురుదాడి సమాధానాలు సరికాదు
- బిజెపికి బీ టీమ్‌గా ఎన్నికల సంఘం మారింది
- విపక్షాల ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో

మిగతా 2 లో..

యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపీల ఆందోళన

బిజెపికి 8మంది ఎంపీలున్నా లాభం లేదన్న మల్లు రవి

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 3 లో..

శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఐదుగురు.. చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్టకమన్న కేటీఆర్, కవిత

హైదరాబాద్,ఆగస్ట్18(సాక్ష్యం): రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు

మిగతా 3 లో..

కూకట్‌పల్లిలో దారుణ హత్య

ఒంటరి బాలికను హత్య చేసిన దుండుగులు

హైదరాబాద్,ఆగస్ట్18(సాక్ష్యం): కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా

మిగతా 3 లో..

కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల

హైదరాబాద్,ఆగస్ట్ 18(సాక్ష్యం): 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్నాటలిస్ట్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం

మిగతా 3 లో..

మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

ట్రంప్‌తో చర్చల వివరాలు పంచుకున్న అధ్యక్షుడు

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): అనూహ్యంగా మరోమారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్‌తో

మిగతా 3 లో..

సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

తెలంగాణ ప్రభుత్వం జీవో 53 విడుదల.. 14నుంచే పెంచిన టాక్స్ అమలు

తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు- అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్ వసూలు చేయనుంది. తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు.

హైదరాబాద్,ఆగస్ట్18(సాక్ష్యం): రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు.

మిగతా 2 లో..

సంపాదకీయం

పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట యియింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్కరించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

మొదటిపేజీ తరువాయి..

అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు. కొన్ని కేటగిరీలలో ఇది 25 శాతం వరకు ఉండొచ్చు. అయితే విద్యుత్ వాహనాలకు మినహాయింపు ఇచ్చి వాటిపై ఎలాంటి లైఫ్‌టాక్స్ వసూలు చేయరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఈ పెంపుతో ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4,350 కోట్ల ఆదాయాన్ని లైఫ్‌టాక్స్ రూపంలో సమీకరించనుందని అంచనా. కానీ ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్యతరగతి వర్గాలపై ఇది మరింత భారమని, చిన్న వ్యాపారులు, రైతులు నష్టపోతారని ఆయన వ్యాఖ్యానించారు. కార్లపై అదనంగా 20 నుంచి 25 వేల రూపాయల వరకు భారం పడుతుందని ఆయన ఉదహరించారు. ఇక ఆటోమొబైల్ రంగం ప్రతినిధులు కూడా ఈ పెంపు పండుగ సీజన్ సేల్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

మొదటిపేజీ తరువాయి..

పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

సినిమా రంగం ప్రోత్సాహానికి అవసరమైన చేయూతను అందిస్తామని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

దంచి కొడుతున్న వానలు

మొదటిపేజీ తరువాయి..

వీరు మహారాష్ట్రకు వెళ్లి తిరిగివస్తుండగా.. కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు గల్లంతవగా.. ఓ బాలుడి ఆచూకీ లభ్యమైంది. మిగతా వారికోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను హసీనా, సమీనా, ఆఫ్రీన్‌గా గుర్తించారు. ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో ఎడతెరిపి లేకుండా వాన దంచికొడుతోంది. కుండపోత వర్షంతో రోడ్లపై వరద పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. మంగపేటలో 19 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు చేరింది. వెంకటాపురం శివాలయం వీధిలో రోడ్లు జలమయమయ్యాయి. మంగపేటలో పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. అన్నదాతల ఆశలకు జీవం పోస్తూ.. లక్నవరం జలాశయం మత్తడి పోస్తుంది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం జలాశయం పూర్తిస్థాయిలో అయిదు అంగుళాల మేర మత్తడి పోస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి మించి వరద ప్రవాహం ఎగువ ప్రాంతం నుంచి వస్తుండడంతో జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతోంది. మొన్నటి వరకు చుట్టు-పక్కల ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా.. గోవిందరావుపేట మండలంలో ఆశించిన మేర వర్షపాతం నమోదు కాలేదు. సాగు నీటి అవసరాలు తీరుస్తున్న లక్నవరం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టాన్ని దాటింది. దీంతో దీని కింద ఉన్న 13 వేల ఎకరాల ఆయకట్టుకు భరోసా ఏర్పడింది. కాకతీయుల కాలంలో రైతుల సాగు నీటి అవసరాలకు కోసం నిర్మించిన ఈ జలాశయం ఊహించని రీతిలో ఇప్పుడు పర్యాటకులకు స్వర్గధామంలా విలసిల్లుతోంది. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో సందర్శకులను మరో లోకంలో విహరింపజేస్తూ.. సంభ్రమాశ్చర్యాలకు లోను చేస్తుంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లిలో కట్టు కాల్వ తెగిపోయింది. దీంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. మరోవైపు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వట్పూర్, కిష్టాపూర్, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, హల్దీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద జాతీయ రహదారిపై నీరు చేరడంతో పోలీసులు వాహనాలు దారి మళ్లించారు. ఎంపీడీవో, పోలీసు స్టేషన్లలకు వెళ్లే రహదారిపై ఉధృతంగా వరద ప్రవహిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వర్షం నీరు చేరడంతో సిబ్బంది, స్థానికుల సహాయంతో బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం సమీపంలో ఉన్న మంజీరా ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలు, వరద కారణంగా ఎగువ ఉన్న సింగూర్ జలాశయంలో నీటిమట్టం పెరిగింది. దీంతో అధికారులు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు చేరడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో ఏడుపాయల ఆలయం వద్ద నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తోంది. అందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి రమణీయత కలిగిన పాండవలంక జలపాతం పర్యటకులను కనువిందు చేస్తోంది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామ శివారులోని రామగిరి ఖిల్లా గుట్టలను ఆనుకొని పాండవలంక జలపాతం ఉంది. పాండవులు వనవాసం చేసిన సమయంలో ఇక్కడ కొన్ని రోజులు నివాసం ఉన్నట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. పాండవులు జలకాలాడేందుకు ఈ జలపాతాన్ని ఏర్పాటు- చేసుకున్నట్లు- చరిత్ర చెబుతోంది. ఇలాంటి ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పాండవలంక జలపాతాన్ని సందర్శించేందుకు పర్యటకులు భారీగా వస్తున్నారు. కొండల్లోంచి జాలు వారుతున్న జలపాతం వద్ద చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సందడి చేస్తున్నారు. భారీ వర్షాలతో నల్లగొండ జిల్లాలోని డిండి జలాశయం నిండుకుండలా పరవళ్లు తొక్కుతూ కనువిందు చేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి దుందుభి వాగు ద్వారా నల్గొండ జిల్లా డిండి జలాశయానికి వరద కొనసాగుతోంది. అదంతా స్పిల్‌వే, మత్తడి, ఎడమ కాల్వ ప్రధాన తూముల ద్వారా దిగువకు దూకుతోంది. సమీపంలోని వంతెనపై ప్రయాణించే వారంతా కాసేపు ఆగి.. జలసౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మూడు చింతలపల్లి ఉద్దెమర్రి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎవరూ అటు- వైపు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ప్రవహిస్తోంది. అలియాబాద్ మున్సిపాలిటీ- పరిధిలోని రామాలయం వద్ద రహదారిపై నుంచి వాగు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు. భారీ వర్షలు కురుస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా అల్లకల్లోలం అయిపోయింది. ఎప్పుడూ లేని వాన.. ఎన్నడూ చూడని వరద.. జిల్లాను ముంచేసింది. రోడ్లపై నదులు ప్రవహిస్తున్నాయి. ఊర్లన్నీ చెరువుల్లా మారిపోయాయి. ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటుపోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అదిలాబాద్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం జిల్లా కేంద్రం సముద్రాన్ని తలపిస్తోంది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని దోబి కాలనిలో ఇండ్లలోకి భారీగా చేరిన వరదనీరు చేరుకుంది. వరదనీటిలో ఫర్నిచర్, తిండిగింజలు అన్నీ మునిగి పోయాయి. దీంతో నిత్యావసర వస్తువులకు ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఆహార పదార్థాలు వరద నీటిలో కూరుకుపోవడంతో ఆకలికి అలమటిస్తున్నారు. అదుకోవాలని అధికారులను కోరుతున్నారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు వాగులు, వంకలూ పొంగి పొర్లుతున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలో ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాని శంభు మత్తడిగూడ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తోంది. రాకపోకలన్నీ నిలిచిపోయాయి. అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

ఉన్నత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, గవర్నన్స్ పటిష్టత దిశగా వ్యూహాత్మక విధానాల రూపకల్పను ఉద్దేశించి ఈ సమావేశం నిర్వహించారు. ఈజీ ఆఫ్ లివింగ్, ఈజీ ఆప్ డూయింగ్ బిజినెస్, సర్వతోముఖాభివృద్ధి దిశగా వివిధ రంగాల్లో వేగవంతమైన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని మోదీ వివరాలు వెల్లడించారు. నెక్స్ట్ జనరేషన్ రిఫామ్స్ కోసం రోడ్‌మ్యాప్ తెచ్చేందుకు జరిపిన సమావేశానికి అధ్యక్షత వహించానని, అన్నిరంగాల్లోనూ వేగవంతమైన సంస్కరణలు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న నేపథ్యంలో మోదీ సమావేశం ప్రాధాన్యత సంచరిచుకుంది. అమెరికాతో వాణిజ్య సంబధాల్లో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలు పెంచుకునేందురు భారత్ ప్రయత్నిస్తున్న క్రమంలో కూడా ఈ సమావేశానికి ప్రాధాన్యతం ఏర్పడింది.

సీఈసీపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు- పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీ ఆరోపణలపై ఎన్నికల సంఘం సరైన సమాధానాలు ఇవ్వలేకపోయిందని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అభిశంసనపై సరైన సమయంలో నిర

కూకట్‌పల్లిలో దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి..

హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ-న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

2040 నాటికి చంద్రుడిపై అడుగు

మొదటిపేజీ తరువాయి..

పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉ ంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

మొదటిపేజీ తరువాయి..

గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉ ద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉ న్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

మొదటిపేజీ తరువాయి..

యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.యాక్సియం-4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉ న్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.



యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపీల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయిం-టె-÷-మంట్ కోరినట్లు- వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీ-లో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయిం-టె-÷-మంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ-సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన
సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఆగస్ట్ 18(సాక్ష్యం): సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు.బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.

అమరావతిలో యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు

29 గ్రామ పంచాయతీల్లో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాలు

అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెన

సివరేజ్ వాటర్ ట్రీటెమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 411 కోట్లు

విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెరో వంద ఎకరాలు

మంగళగిరిలో 78.01 ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్

చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం

అమరావతి,ఆగస్ట్ 18(సాక్ష్యం): రాజధాని అమరావతిలో చేపట్టిన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసేలా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలను పూర్తిచేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ- సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. రాజధాని పరిధిలోని 29 గ్రామ పంచాయతీల్లో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయించారు. ఆయా గ్రామాల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద పనులు చేపట్టేందుకు అథారిటీ- ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ- లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధ్రువీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. రాజధానిలో సివరేజ్ వాటర్ ట్రీటెమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 411 కోట్లు-, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు- చేసేందుకు అథారిటీ- అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ- అంగీకరించింది. మంగళగిరిలో 78.01 ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్ ఏర్పాటు- కోసం భూ సమీకరణ చేయాలని సీఆర్డీఏ నిర్ణయించింది. దాదాపు రూ.5వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఈ పార్క్ ద్వారా 20వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు మంత్రి నారాయణ వెల్లడించారు. భూముల కేటాయింపు విషయంలో మంత్రివర్గ ఉ పసంఘం తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీలో ఆమోదముద్ర వేశామని తెలిపారు. వీటిని ఈనెల 21వ తేదీన జరిగే కేబినెట్ భేటీలో వీటికి ప్రభుత్వం ఆమోదం తెలపనుందని చెప్పుకొచ్చారు. అమరావతి రాజధానిలో 217చదరపు కిలోమీటర్లు పరిధిలో గ్రామ కంఠాల పరిధిలో డ్రింకింగ్, సివరేజి వాటర్ వంటి వాటి విషయంలో రూ.904 కోట్లతో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. 29 గ్రామాల్లో తాగునీటికి 30 శాతం, సివరేజి ట్రీ-ట్‌మెంట్ చేసి పంపడంలో వందశాతం గ్యాప్ ఉందని తెలిపారు. వాటర్ స్లపైకి రూ. 64.35 కోట్లు-, సివరేజ్‌కి రూ.110కోట్లు-, రోడ్లకు రూ.339కోట్లు- మెయిం-టె-నెన్స్‌కు మొత్తంగా రూ.904 కోట్లు- కేటాయిస్తున్నామని వెల్లడించారు. మంగళగిరిలో గ్లోల్డ్ క్లస్టర్, జమ్స్ అండ్ జ్యూలరీ పార్కు కోసం 78 ఎకరాల్లో రూ.5000 కోట్ల పెట్టుబడులు , 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అసైనీలకు తిరిగి సర్టిఫికెట్లు- ఇచ్చిన వారికి గతంలో పట్టా, అసైనీ అని రాసి ఇచ్చేవారని... దానిలో అసైనీ పదాన్ని తీసేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.ఎస్పీవీలను ఏర్పాటు- చేయాలని దానిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్ సిటీ-, ఐఆర్ఆర్ వంటి వాటిని తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. వాడిన వాటర్‌ను ట్రీట్ చేసి బయటకు పంపేందుకు రూ.411కోట్లు-, వాటర్ డిస్ట్రిబ్యూషన్‌కు రూ.376 కోట్లతో చేపడుతున్నామని వివరించారు. ఎస్ఆర్ఎం, విట్‌లకు 17వేల మందితో నడపాలని ఒప్పందం ఉందని.. అప్పుడు అదనంగా భూమి ఇస్తామని గతంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. దీంతో ఇప్పుడు వారికి మరో 100 ఎకరాల చొప్పున ఒక్కొక్కరికి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అమరావతి క్యాపిటల్ సిటీ- డిజైన్ చేసినప్పుడు సీడ్

క్యాపిటల్‌కు రైట్ సైడ్, లెఫ్ట్ సైడ్ రెండు బ్రిడ్జిలు నిర్మించాలనుకున్నామని.. దానిలో భాగంగా వైకుంఠపురం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ వస్తుందని తెలిపారు. మార్చి 31వ తేదీకి 4వేల ఇళ్లు తయారు చేసి అధికారులకు ఇచ్చేస్తామని.. ఆ రోడ్డును ఏడాదిన్నరలో పూర్తిచేసి ఇచ్చేస్తామని స్పష్టం చేశారు. మూడున్నరేళ్లలో అమరావతి మొదటిదశ పూర్తిచేస్తామని ఉద్ఘాటించారు. అమరావతి మునిగిపోయిందని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అసలు అమరావతి ఎక్కడ మునిగిందో చూపాలని సవాల్ విసిరారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో వచ్చిన మట్టిని కాలువలో వేయడంతో నీరు నిలిచిందని.. దానిని గుర్తించి వెంటనే సీఆర్డీఏ అధికారులు క్లియర్ చేశారని క్లారిటీ- ఇచ్చారు. ఐకానిక్ టవర్స్‌లో నిర్మాణం కోసం చుట్టూ గుంతలు తవ్వామని... అక్కడ వాన వస్తే నీళ్లు నిలవకుండా ఎలా ఉంటాయని ప్రశ్నించారు. అమరావతిలో ఏడీసీ, సీఆర్డీఏలు పనులు చేస్తున్నాయని... అలాగే ఎస్పీవీలు కూడా క్రియేట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అడిషనల్ ల్యాండ్ పూలింగ్ విషయంలో చర్చించిన తర్వాత త్వరలోనే కేబినెట్‌కు తీసుకువస్తామని వెల్లడించారు. గతంలో గుంటూరు, విజయవాడకు అండర్ గ్రౌండ్ డ్రైనేజికి ఇచ్చిన డబ్బులు వైసీపీ ప్రభుత్వం వాడేసిందని ఆరోపించారు. కరకట్ట రోడ్డుపై రెండువైపులా రివర్టింగ్ వాల్ కట్టాలా లేదా అనేదానిపై నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సీడ్ యాక్సిస్ రోడ్డు ఇంకా కొండవీటి వాగు దాటాలని, మంగళగిరి రోడ్డు వద్ద కెనాల్ దాటాలని వివరించారు. సీడ్ యాక్సిస్ రోడ్డును అనుసంధానిస్తూ వై ఆకారంలో మరో రోడ్డు మంగళగిరి వైపున కలుపుతామని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డును కేంద్ర ప్రభుత్వం టేకప్ చేస్తుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

మొదటిపేజీ తరువాయి..

చర్చల వివరాలను చర్చించారు. సోమవారం పుతిన్ మోడీకి ఫోన్ చేసి మాట్లాడడం విశేషం. రష్యా అధ్యక్షుడు పుతిన్దు ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.డొనాల్డ్ ట్రంప్ తో అలాస్కా భేటీ-కి సంబంధించిన వివరాలను పంచుకున్నందుకు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని భారత్ మొదటినుంచి పిలుపునిస్తోంది.

కోట శ్రీనివసారావు సతీమణి మృతి

హైదరాబాద్,ఆగస్ట్18(సాక్ష్యం): దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇంట మరో విషాదం నెలకొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సతీమణి రుక్మిణి సోమవారం కన్నుమూశారు. కోట శ్రీనివాసరావు జులై 13న తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన ఇకలేరన్న వార్త మరువక ముందే కోట సతీమణి మృతి చెందడం కుటుంబ సభ్యులతో పాటు-, అందరినీ కలచివేస్తోంది. కోట నట జీవితంలో పడి కుటుంబాన్ని సరిగా పట్టించుకోలేకపోయానని అనేకసార్లు పంచుకున్నారు. షూటింగ్స్ ఉండి నెలకో, రెండు నెలలకో ఓసారి ఇంటికి వచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. తన పిల్లలు చిన్నతనంలో అచ్చటా ముచ్చట పెద్దగా చూసుకుంది లేదని బాధపడ్డారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
Central Bank of India
1911 से आपके लिये 'केन्द्रित' 'CENTRAL' to you since 1911
Azadi Ka Amrit Mahotsav

రీజినల్ ఆఫీస్, వరంగల్

ఇం.నం. 6-1045/1/B- హన్మకొండ, K L N రెడ్డి కాలనీ 506001, జిల్లా: హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం పిన్: 506001
ఇ మెయిల్ :recvwararo@centralbank.co.in, వెబ్‌సైట్: www.centralbankofindia.co.in

RO/WARARO/RECV/2025-26/ Date 12-08-2025

[రూల్ 8 (1)] సర్చేసి రూల్ కింద స్వాధీన నోటీసు

టు **రుణగ్రహీతల పేరు & పూర్తి చిరునామా:** సెంట్రల్ బ్యాంక్ ఆఫ

మార్వాడి షాపులను తనిఖీ చేయాలి

అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు

కోదాడ ఆగస్టు 18 (సాక్ష్యం)

కోదాడ పట్టణంలో ఉన్న మార్వాడి షాప్ లను తనిఖీ చేయాలంటూ కోదాడ పట్టణానికి చెందిన అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు కంప్లైంట్ లెటర్ ను సోమవారం ఏ సి టి ఓ సంధ్యకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ ఈనెల 16వ తారీఖున కూరగాయల మార్కెట్ వెనుక

మహదేవ్ బ్యాంగిల్స్ షాప్ నందు తమ కుటుంబ సభ్యులతో దుస్తులు కొనుగోలు చేశామని అవి ఇంటికెళ్లి చూసుకొనగా నాణ్యత లేకుండా ఉన్నాయని తిరిగి షాప్ యజమానికి ఇవ్వగా అతను నిరాకరించాడని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే తమకు ఎటువంటి జిఎస్టి నెంబర్లు లేనటువంటి జీరో బిల్లుని తమకు అంటగట్టాడంటూ ఈ సందర్భంగా తెలిపారు. కోదాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ మార్వాడి మరియు రాజస్థాన్ షాపుల నందు తనిఖీ చేసి నకిలీ వస్తువులను గుర్తించాలని అలాగే జీరో బిల్లులను ప్రజల అంటగడుతున్న వారిపై చర్యలు కూడా తీసుకోవాలాంటూ తెలిపారు.

శ్రీకృష్ణుడి నిజభావాన్ని తెలిపిన త్రైత సిద్ధాంత భగవద్గీత

కాపుగల్లులో ఘనంగా శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

కోదాడ ఆగస్టు 18(సాక్ష్యం)

330 మందికి పైగా స్వామీజీలు భగవద్గీతకు వివరణ వ్రాసినప్పటికీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరణ వ్రాసిన త్రైత సిద్ధాంత

భగవద్గీత శ్రీకృష్ణుడి నిజభావాన్ని బహిర్గతం చేసిందని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కృష్ణ మందిరం ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ ప్రతిమను పల్లకీలో ఉంచి ఘనంగా ఊరిగించారు. ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంతం ఆధారంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు 101 గ్రంథాలు రచించి దేవుడి జ్ఞానాన్ని శాస్త్రబద్ధంగా బోధిస్తే కొంతమంది ఏమీ చదవకుండా, వినకుండా త్రైత సిద్ధాంత గ్రంథాలపై విమర్శలు చేయడం విచారకరం అన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలపై విమర్శలు చేసేవారు ముందుగా గ్రంథాన్ని పూర్తిగా చదివిన తర్వాత అభ్యంతరం ఉన్న వాక్యం గురించి అడిగితే బాగుంటుందన్నారు. ఎలాంటి ఆధారాలు చూపకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. వేడుకల్లో ముత్తవరపు సుబ్బారావు, శైలజ, చందన, చరణ్, వంగాల మహేష్, విజయ, శ్రేయ, సాయి, ఉల్లి రాము, అరుణ, జాస్తి శివరామకృష్ణ, రమ్య, ఆదిత్య, తత్య, సైదా, సత్యంతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహధ్వంసం అప్రజాస్వామికం

జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు

కోదాడ ఆగస్టు 18 (సాక్ష్యం):

నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని

గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అప్రజాస్వామికమని, అమానవీయమని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు సోమవారం ఖండించారు. సత్యం, ధర్మం, అహింస ఆయుధాలుగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు దాస్య శంఖలాల నుండి భారతమాత చెర విడిపించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. ఈ అమానవీయ ఘటనను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సంబంధిత అధికారులు దుండగులను తక్షణమే గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు

మండల స్థాయి టీఎంఎల్ మేళా

చిట్యాల ఆగస్టు 18(సాక్ష్యం)

చిట్యాల మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ మేళాను సోమవారం నాడు

చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ నెలలో మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తయారుచేసినటువంటి టిఎల్ఎం లను ప్రదర్శించడం జరిగింది. ఈ మేళాను మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన అభ్యసన కార్యక్రమం నిర్వహించే సందర్భంలో పిల్లలకు బోధించే అంశంపై పట్టు సాధించుటకు టి.ఎల్.ఎమ్ చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. మండల స్థాయి ప్రదర్శించబడిన టిఎల్ఎం లలో పది ఉత్తమ టిఎల్ఎం లను తయారుచేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.ఎంపీపీ ఎస్ వెలిమినేడు నుండి ఎన్ విజయలక్ష్మి,ఎం చంద్రకళ,ఎంపీపీ ఎస్ చిట్యాల నుండి వై సరిత,ఎస్ సతీష్ కుమార్,ఎంపీపీఎస్ వనిపాకల నుండి టీ భాగ్యలక్ష్మి, ఎంపిపిఎస్ చిన్నకాపర్తి నుండి ఏం ధనలక్ష్మి, ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ చినకాపర్తి నుండి రెహానా కౌసర్, ఎంపీ యుపిఎస్ పిట్టంపల్లి నుండి సిహెచ్ దయాకర్,ఎంపీపీ ఎస్ ఉర్దూ మీడియం నుండి జాబిన్ సుల్తానా,భవిత సెంటర్ నుండి ఏ గీత లను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి,వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సీనయ్య చారి,లుకేందర్ రెడ్డి, కైసర్ సబిహా, రాంభూపాల్,అంబటి సత్తయ్య, సంఘ బాధ్యులు బాదం బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి,సతీష్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు,సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్ ఆగస్టు 18 (సాక్ష్యం)

పేద గర్భిణీ స్త్రీలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడం లక్ష్యంగా

డాక్టర్ ఉమామహేశ్వరిదేవి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో అధునాతనంగా నిర్మించిన సొంత భవనంలో నెలకొల్పిన వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్కువకాలములో మెరుగైన సేవలు అందించి ఆదరణ పొందిన స్త్రీవైద్య నిపుణురాలు ఎస్, ఉమామహేశ్వరిదేవి నిని చైర్మన్ అభినందించారు. మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు. డాక్టర్ ఉమామహేశ్వరి దేవి మాట్లాడుతూ... అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ లో గత కొన్ని సంవత్సరాల నుండి గ సంవత్సరముల నుండి గైనకాలజిస్ట్ ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని తెలిపారు. ప్రజల మన్ననలు పొందడంతో పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలునికి మార్చడం జరిగిందని దాన్ని ప్రజలు గమనించగలరని ఈ సందర్భంగా సూచించారు.ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలు మరియు నిపుణులైన వైద్య సిబ్బంది ప్రతి రోగికి ఆమె అవసరాలకు తగిన వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభించేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి వర్కాల బాలసుబ్రమణ్యం, రామాలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి, డాక్టర్స్ వి పాండురంగం, శ్రీనివాస్ ప్రసాద్, వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు, చింతల సాయిలు, సిలివేరు శ్రీశైలం, ఎండి ఎజాజ్, చింతల సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఎక్స్ చైర్మన్ శ్రీనివాస చారి, పట్టణ ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి ఉత్సవాలు

సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండె పూడి గ్రామం కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండా గాని మధుసూదన్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి, బలుగు బలహీన వర్గాల బహుజనుల హక్కుల కోసం పోరాటం ఆయన తెలియజేశారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న రఘునాథపాలెం గ్రామం నుండి మొదలుకొని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, పాపన్న గౌడ్ మహారాజు దాదాపు 20 కోటలనూ నిర్మించాలని తెలియజేశారు, 12 మందితో మొదలుపెట్టిన తన సైన్యం ఒక గెరిల్లా సైన్యం లాగా 12,000 మందితో విస్తరింప చేశాడని

తెలియజేశారు, సర్వాయి పాపన్న లాంటి రాజుల్ని మనం ఈరోజుల్లో ఎంతో స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు, ఈ సమాజంలో ఎంతోమంది పుడుతూ ఉంటారు చనిపోతూ ఉంటారు కానీ పాపన్నలాంటి మహానుభావుల్ని ప్రతి సంవత్సరం మనం ఘనంగా జయంతి వర్ధంతిలను నిర్వహించి పాపనస్ఫూర్తితో నూతన బహుజన సమాజాన్ని నిర్మించాలని చెప్పేసి వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కేజీ కేసు మండల నాయకులు రేఖ శ్రీనివాస్ , గౌడ పెద్దలు సుధాకర్ , గ్రామ పెద్ద గౌడ్ బోడపట్ల రవి , కందాల రమేష్, రేఖ వెంకన్న బయ్య పిచ్చయ్య భయ్యా పాపారావు రేఖ నరేష్ సోమ గాని శ్రీనివాస్ గుండ గాని యాదగిరి బోడపట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సర్దార్ పాపన్న జయంతి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 18:

సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లో గల గౌడ సంఘం

సభ్యులు సోమవారం ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు మోత్కూర్ లింగాగౌడ్, సంఘం అధ్యక్షుడు భూమా గౌడల్లా బోజా గౌడ్ లు పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుజన పీడిత మహాయోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆనాడు సమాజంలో బహుజనుల పట్ల చూపుతున్న వివక్షతను అలాగే మొఘల్ సామ్రాజ్య వాద అరగదొక్కే విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని అన్నారు. బహుజనులను ఏకం చేసి ఏకదాటిపై నడిపించిన సమరయోధుడని, ఆయన స్ఫూర్తిని తీసుకొని బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. గౌడ కులస్తుల ముద్దుబిడ్డ అయినా పాపన్న ఆదర్శంగా తీసుకొని గౌడులంతా ఏకమై సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు భూమా గౌడల్లా సురేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ గౌడ్, ముఖేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, సురేందర్ గౌడ్, లింబ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు

అనంతపురం,ఆగస్ట్18(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి.. తాడిపత్రి ఎంట్రీకి బ్రేక్ వేశారు పోలీసులు.. హైకోర్టు ఆదేశాలతో ఉదయం తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని నారాయణరెడ్డి పల్లె వద్ద అడ్డుకున్నారు. దీంతో, రోడ్డుపై బైఠాయించారు పెద్దారెడ్డి.. దాదాపు 4 గంటలుగా నారాయణరెడ్డి పల్లె వద్ద రోడ్డుపై బైఠాయించారు. అయితే, తాడిపత్రి వైపు వెళ్లకుండా బారికేట్స్ ఏర్పాటు-చేసిన పోలీసులు.. భారీగా మోహరించారు.. కానీ, పెద్దారెడ్డి వచ్చే సమయంలోనే తాడిపత్రిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. దీంతో, ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.. అయితే, తనను తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చేంత వరకు రోడ్డుపైనే బైఠాయిస్తాను కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు . హైకోర్టు తీర్పు వల్లే 14 నెలల తర్వాత తాడిపత్రికి వెళ్తున్నాను.. కానీ, హైకోర్టు ఆదేశాలను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటాను. వైసీపీ శ్రేణులు సమన్వయం పాటించాలి.. నన్ను కలిసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావద్దు అని విజ్ఞప్తి చేశారు.. అసలు నేను తాడిపత్రి వెళ్తేనే లా అండ్ ఆర్డర్ ఇష్యూ వస్తుందా? అవతలి వ్యక్తులు ఉంటే రాదా? అని ప్రశ్నించారు.. అసలు జేసీ చెప్పినట్టే పోలీసులు వింటున్నారంటూ దుయ్యబట్టారు.. నన్ను పోలీసులు అడ్డుకున్నారు.. శాంతి భద్రతల సమస్య ఏదైనా ఉంటే పోలీసులు చూసుకోవాలి.. కానీ, నన్ను అడ్డుకోవడం దేనికి అని ప్రశ్నించారు..

కేతిరెడ్డి అరాచాకాలు అంతాఇంతా కాదు

ముందు తాడిపత్రి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

హైకోర్టు ఆదేశాలంటే రావచ్చన్న జెసి

అనంతపురం,ఆగస్ట్18(సాక్ష్యం): తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి వర్సెస్ కేతిరెడ్డి పెద్దారెడ్డి రాజకీయం కాకరేపుతోంది.. కేతిరెడ్డి పెద్దారెడ్డి దమ్ముంటే తాడిపత్రికి రా... తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీ-డీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి రాకపై స్పందించిన జేసీ... కేతిరెడ్డి పెద్దారెడ్డిపై నాకు ఎలాంటి కక్ష లేదు.. కానీ, కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన దౌర్జన్యాలపై తాడిపత్రి ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.. హైకోర్టు ఆర్డర్ ఉంటే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి రావచ్చు అన్నారు.. అయితే, గతంలో టిడిపి నాయకులకు కూడా హైకోర్టు ఆదేశాలు ఉన్నా... కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి రానివ్వలేదు? ఎందుకు అని నిలదీశారు.. ఎన్ని కోర్టు ఆదేశాలు తెచ్చినా కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రి రావడానికి ఒప్పుకోబోమని స్పష్టం చేశారు.. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి రావడం కాదు... ముందు అక్రమంగా నిర్మించిన ఆ ఇంటి సంగతి చూసుకోవాలని సలహా ఇచ్చారు.. అయితే, పోలీసులపై అనవసర ఆరోపణలు చేయొద్దు అని సూచించారు జేసీ ప్రభాకర్ రెడ్డి.. మాకు ఆ రోజు గన్‌మెన్లు లేరు.. ఈరోజు కూడా గన్‌మెన్లు లేరన్న ఆయన.. కేతిరెడ్డి పెద్దారెడ్డికి మాత్రం... ఏకే 47లతో గన్‌మెన్లు ఉన్నారంటూ ఎద్దేవా చేశారు.. కాగా, హైకోర్టు ఆదేశాలతో తాడిపత్రి వెళ్లేందుకు రెడీ అయ్యారు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. కానీ, నారాయణరెడ్డిపల్లి వద్ద పెద్దారెడ్డిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించారు.. అయితే, జేసీ వర్సెస్ పెద్దారెడ్డి రాజకీయాలతో తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

భారీగా అల్ప్రాజోమ్ పట్టివేత

అనకాపల్లి,ఆగస్ట్ 18(సాక్ష్యం): అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో భారీగా అల్ప్రాజోలం పట్టుబడింది. 8 మందిని అరెస్టు చేసిన డీఆర్ఐ అధికారులు.. రూ. 23.88 కోట్ల విలువ చేసే 119.4 కిలోల అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. ఓ గోదాంలో తయారు చేసి డెలివరీకి సిద్ధంగా ఉన్న అల్ప్రాజోలంను నిందితుల నుంచి కస్టమర్లు కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడకు చెందిన డీఆర్ఐ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టు-కున్నారు. అల్ప్రాజోలంతోపాటు- 87.8కిలోల ముడి సరకును కూడా డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

లిక్కర్ కేసు పెద్ద ఫ్రాడ్ కేసు: మిథున్ రెడ్డితో వైకాపా నేతల ములాఖత్

రాజమండ్రి,ఆగస్ట్18(సాక్ష్యం):

సీఎం చంద్రబాబు బాగానే ఉంటారు.. భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరిస్తూ కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో ఇవాళ అనంతపురం వైసీపీ నేతలు ములాఖాత్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సుగాని బాల సుబ్రమణ్యం.. మిథున్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపుతో అరెస్టు చేసినా మిథున్ రెడ్డి జైల్లో చాలా ధైర్యంగా ఉన్నారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు తాడిపత్రి వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు బానే ఉంటారనీ, భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చారు.. మరోవైపు, రాజధాని అమరావతి ఇప్పుడు గోదావరిలా మారిందని.. మరో రెండేళ్లలో అమరావతిలో పులస చేపలు కూడా లభిస్తాయనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మాజీ సీఎం జగన్ జాతీయ జెండా ఎగరవేయకపోవడంపై కేతిరెడ్డి స్పందిస్తూ.... జాతీయ జెండా ఎగరవేస్తేనో, చాక్లెట్లు- పంచితేనో దేశభక్తి ఉన్నట్లు- కాదనీ, దేశం యొక్క సమగ్రతకు, ఐక్యతకు పోరాడితే దేశభక్తి అవుతుందని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న నాటకంలో పోలీసులు పావులు అవుతున్నారు.. రాష్ట్రంలో ఏ రాజ్యాంగం అమలు అవుతుందో స్పష్టం కావడం లేదన్నారు.. ఇవాళ ఏ విత్తనమేస్తే రేపు వాటి రుచి మీరు కూడా చూడాల్సి ఉంటుందన్నారు.. ప్రజాస్వామ్యాన్ని కోర్టులను గౌరవించాలని సూచించారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.. ఇక, అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి.. లిక్కర్ స్కామ్ అనేది

చంద్రబాబు కట్టు కథ అని కొట్టిపారేశారు.. వైసీపీ నేతలను మానసికంగా వేధించే ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. పార్టీని బలహీనపరచడానికి అక్రమ అరెస్టులు జరుపుతున్నారు.. నియోజకవర్గంలో బలమైన వైసీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. జైల్లో మిథున్ రెడ్డికి సరైన సదుపాయాలు కల్పించడం లేదు.. కోర్టు ఉత్తర్వులున్నా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వకుండా నిలుపు చేస్తున్నారు.. చట్టం పట్ల లోకేష్ కు ఎటు-వంటి ఆలోచన ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు.. కడిగిన ముత్యం మాదిరిగా వైసీపీ నేతలంతా బయటకు వస్తారని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు .

కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

రెస్టారెంట్ ఉండాలనే నిబంధన సడలింపు

అమరావతి,ఆగస్ట్18(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు- చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడించారు. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటు-ందని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడించారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటు-ందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

మాజీమంత్రి కాకాణికి షరతలుతో బెయిల్

తెలుగు రాష్ట్రాలు దాటి వెళ్లరాదని హైకోర్టు ఆంక్షలు

అమరావతి,ఆగస్ట్18(సాక్ష్యం): మైకా అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. కాకాణికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో కాకాణి రిమాండ్‌లో ఉన్నారు. దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్ట్ షరతు విధించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని కండీషన్ పెట్టింది. ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది. మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ-12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి రావటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. స్పెషల్ రూం కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

పులివెందులపై మార్ఫింగ్ వీడియోల పోస్ట్

అంబటిపై ఎస్పీకి ఫిర్యాదు

గుంటూరు,ఆగస్ట్18(సాక్ష్యం): మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబుపై గుంటూరు ఎస్పీకి గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో హరిబాబు మాట్లాడారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓట్లు రిగ్గింగ్ చేశారంటూ అంబటి రాంబాబు తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ వీడియోలను పోస్ట్ చేసిన అంబటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు హరిబాబు. పశ్చిమ బెంగాల్‌లో 2023లో జరిగిన ఎన్నికల వీడియోను మార్ఫింగ్ చేసి ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఫైర్ అయ్యారు. 2024లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ మారకపోవడం దారుణమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ వీడియోలు పెట్టి టీ-డీపీపై బురద జల్లారని మండిపడ్డారు. ఫేక్ వీడియోలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీకి పరిపాటిగా మారిపోయిందని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అంబటి రాంబాబు జైలుకు వెళ్లడం ఖాయమని వడ్రాణం హరిబాబు వార్నింగ్ ఇచ్చారు.

సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

అధికారులతో సమీక్షించిన టిటిడి ఇవో

తిరుమల,ఆగస్ట్18(సాక్ష్యం): తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు బరహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ ఏర్పాట్లను సమీక్షించారు. సమీక్షలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

శంకుస్థాపన చేసిన టిటిడి ఛైర్మన్

తిరుపతి,ఆగస్ట్18(సాక్ష్యం): జిల్లాలోని తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు భూమిపూజ చేశారు. అంతకుముందు ఆయన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం ఆలయం, నూతన పుష్కరిణి నిర్మాణానికి ఛైర్మన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతవరణంలో కొలువైన సిద్ధేశ్వరాలయ జీర్ణోద్ధరణ చేపట్టమన్నారు. ఆలయం శిథిలావస్థలో ఉన్నట్లు- చంద్రగిరి ఎమ్మెల్యే నాని టిటిడి దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సీఎం చంద్రబాబు అనుమతితో.. ఆలయ పునర్నిర్మాణానికి రూ.19.13 కోట్లు- నిధులు మంజూరు చేసినట్లు- తెలిపారు. ఆలయ పునర్నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందన్నారు. మహాశివరాత్రి లోపు ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తిచేస్తామని వివరించారు. శివరాత్రి పర్వదినాన భక్తులకు సిద్ధేశ్వరస్వామి దర్శనభాగ్యం కలిగిస్తామని తెలిపారు. ఉప ఆలయాలు, పుష్కరిణి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

శ్రీవారి దర్శనం పేరుతో టోకరా

ఇద్దరిని పట్టుకున్న టిటిడి అధికారులు

తిరుమల,ఆగస్ట్18(సాక్ష్యం): కలియుగ దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఇదే అదునుగా భావించిన కొందరు దళారులు మోసాలకు పాల్పడుతున్నారు. సోషియల్ మీడియా వేదికగా భక్తులను మోసగిస్తున్నారు దళారులు. శ్రీవారి భక్తులను దర్శనాల పేరుతో మోసం చేస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ కి చెందిన భక్తుడి వద్ద దర్శనాల పేరుతో రూ. 90 వేలు వసూలు చేసినట్లు- గుర్తించారు. భక్తుడు దళారుపై టిటిడి విజిలెన్స్ కి పిర్యాదు చేయడంతో మోసం వెలుగుచూసింది. దళారులు శర్మ, నటరాజ్ లపై ఇప్పటికే 12 కేసులు నమోదైనట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.. టిటిడి అధికారిక వెబ్ సైట్ ద్వారానే టిక్కెట్లు పొందాలని టిటిడి సూచిస్తోంది.

శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 18(సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలుసందర్భంగా చిత్రపటానికి ఘనంగా పూలమాలాలతో నివాళులు తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలకు మొఘలాయుల దౌర్జన్యాలాను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375.జయంతిని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలుర వసతి గృహంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘనంగా పూలమాలాలతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొఘలాయుల పై పోరాడిన యోధులు, మొట్టమొదటి బహుజన వీరులు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు పాపన్న గౌడ్ ఒక సామాన్య గౌడ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అతనికి ప్రజల కష్టనష్టాలు తెలుసన్నారు బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక ఆర్థిక దౌర్జన్య రాజకీయ పరిస్థితులను గమనించేవాడన్నారు యుక్త వయసు వచ్చేనాటికి దౌర్జన్యాలను దోపిడి వర్గాలను క్రమక్రమంగా వ్యతిరేకించేవాడు అన్నారు తాబేదారులు జమీందారులు జాకీర్దారులు ధరలు భూస్వాములు చేసే దురగాతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగు వారి జెండా ఎగరవేయాలని ఆ దిశగా నిర్ణయం ప్రస్థానం ప్రారంభించారన్నారు అయితే సాయన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వంగాని ఘనంగానే అధికారం గాని లేవని అన్నారు గేరెళ్ళ సైన్యాన్ని తయారు చేసుకొని ఆ సైన్యం ద్వారా మొగల్ సైన్యంపై దాడి చేసి తన సొంత ఊరు కిలాసాపూర్లోని

రాజధానిగా చేసుకొని 1675 పాపన్న గౌడ్ రాజ్యాన్ని స్థాపించాడన్నారు ఒక సామాన్యమైన వ్యక్తి శత్రు దుర్భ్యమైన కోటలను మోషపరచుకోవడం అతని దుర్యోగ్య నిదర్శనం అన్నారు పాపన్న గౌడ్ 20 కోటలను ఆధీనంలోకి తెచ్చారన్నారు ఒక్కో మెట్టు ఎత్తు దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను చివరకు గోల్కొండ కోటను స్వాధీన పరచుకొని ఏడు నెలలు పాటు అధికారం చలాయించారన్నారు అలాగే భువనగిరి కోటను రాజధానిగా చేసుకుని 30 సంవత్సరాలు పరిపాలించారు అన్నారు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 350 వ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జ్ గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్ బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ తరుణ్ కుమార్ సార్ అజయ్ దేవా చంటి సమీర్ పవన్ నిశాంతు గణేష్ చైతన్య విష్ణు రమేష్ శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి

ఆన్లైన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరపాలి,

రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు,

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి,

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 (సాక్ష్యం న్యూస్): ఆన్లైన్ ద్వారా మాత్రమే జరపాలని, భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ సూచించారు, కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా

యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కనుగుణంగా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలన్నారు, యూరియాను అధిక ధరలకు అసలు విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన సూచించారు, సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు, అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్దని తెలిపారు, కొంతమంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, మండల స్థాయిలో టాస్క్ఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ స్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు, ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు, సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు, ఉదయం 7



గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యూరియా అమ్మకాలు చేయాలన్నారు, భారీ వర్షాల కారణంగా వరదలు పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని నిత్యం నివేదికలు సమర్పించాలని వంతెనలు, ట్యాంకులు, లో లెవె ల్ కాజ్వేలు, నిత్యం గమనిస్తూ ఉండి ప్రజలకు వరదల వలన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు, పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పలు సూచనలు చేశారు, సంబంధిత అధికారులు, అన్ని మండలాల నుండి ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

" తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల పోలీస్ అవగాహన సదస్సు"

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (సాక్ష్యం న్యూస్): జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ ఆదేశానుసారంగా గిరిజన

సంక్షేమ గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ను లేదా పోలీసులను సంప్రదించాలని షీ టీం ఎస్సై సునంద , మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు గారు సంయుక్తంగా పోలీస్ కళాబృందంతో కలిసి 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ గిరిజన సంక్షేమం గురుకుల బాలుర పాఠశాల అండ్ కళాశాల నందు అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు మైనర్ డ్రైవింగ్ ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటాయని సూచించారు. మహిళలు, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్స్ లేదా పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వేధింపులపై నేరుగా గానీ లేక షి టీం నెంబర్ 871 2656 935 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. చదువుకునే యుక్త వయసులో యువత ప్రలోభాలకు ,ఆకర్షణలకు గురై భవిష్యత్తును

నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు చేసే ముందు మీ తల్లిదండ్రులకు కష్టాలను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. తల్లిదండ్రులను అర్థం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పోలీస్ కళాబృందం వారి యొక్క పాటలు మరియు మ్యాజిక్ షో ల ద్వారా విద్యార్థులకు మూఢనమ్మకాలు అంటరానితనం బాలివివాహాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ పిఎస్ సిబ్బంది, పోలీస్ కళాజాత బృందం సభ్యులు, షీ టీం సిబ్బంది భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య , మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏ హెచ్ టి యు) కానిస్టేబుల్ సుప్రజా, కళాశాల ప్రిన్సిపల్ మాలోత్ సోమాజి , అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 18 (సాక్ష్యం న్యూస్): జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని

అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.

వైకాపా పాలనలో నీటిపారుదల నిర్వీర్యం

అసత్య ప్రచారాలపై మండిపడ్డ నిమ్మల

భీమవరం,ఆగస్ట్18(సాక్ష్యం): రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్నదాతలకు వైకాపా అన్యాయం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. మొసలి కన్నీరు కారుస్తూ, కాఫర్ డ్యామ్‌కు గండి పడింది, బెజవాడ మునిగిపోతోంది, తుంగభద్ర గేట్లు- కొట్టుకుపోతాయని అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల అన్నారు. అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. . రాజకీయ ముసుగులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టు-కోలేకపోతున్నారు. కాఫర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు- దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మల్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం. 2019-24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అమరావతిపై అక్కసుతోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు- పరిపాలన అనుమతి ఇచ్చి -టె-ండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీ-ఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు- భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు- విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్‌లో చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశామని నిమ్మల వివరించారు.

రాధాకృష్ణన్‌కు లోకేశ్ అభినందనలు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 18(సాక్ష్యం): ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్ ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. దిల్లీ పర్యటనలో ఉన్న లోకేశ్.. కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలతో కలిసి ఆయన్ను కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు రాధాకృష్ణన్‌కు లోకేశ్ అభినందనలు తెలిపారు. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ఖరారైన నేపథ్యంలో ఆయన గురించి వార్తలు గూగుల్ ట్రెండ్స్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి.

పి-4లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలు

వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్‌ల అంగీకారం అభినందించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ,ఆగస్ట్ 18(సాక్ష్యం): సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ ప్రతిరోజూ ఎంతోమందితో పాటు- ఎన్నో సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. తాజాగా సోమవారం వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (విజయవాడ సెంటర్) వరుసగా 500 బంగారు కుటుంబాలు, 74 బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేస్తామంటూ పీ4తో చేతులు కలిపాయి. ఈ మేరకు సంస్థల ప్రతినిధులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ఆసక్తిని తెలియజేస్తూ ప్రమాణ పత్రాలు అందించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి శూన్య పేదరికం కీలకమని.. సమాజంలో పేదరికం ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ఆవిష్కృతమైన పీ4లో భాగస్వాములైనందుకు వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 6,102 మంది మార్గదర్శులు 53,370 బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకున్నట్లు- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడించారు. కార్యక్రమంలో వర్ధమాన్ వికాస్ సంస్థ సభ్యులు సీతల్ జైన్, దీక్షిత్ జైన్, దీక్షిత్ చౌహాన్, ప్రవీణ్ జైన్, యోగేష్ జైన్, మోనికా జైన్, ప్రియా జైన్, స్తుతి జైన్, యమ్మీ జైన్ తదితరులతో పాటు- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ ఛైర్మన్ జె.వెంకటేశ్వరరావు, సభ్యులు ఎన్‌టీ- వెంకటేశ్వరరావు, బి.రాఘవరావు, వి.వెంకటేశ్వరరావు, ఎన్.నరేంద్ర తదితరులు భాగస్వాములయ్యారు.

చింతపల్లి నుండి పాడేరుకి స్తంభించిన రాకపోకలు

విజయనగరం,ఆగస్ట్18(సాక్ష్యం): అల్లూరి ఏజెన్సీలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి.. మత్స్య గడ్డ ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి... పలుచోట్ల వరి పొలాలు వర్షపు నీటితో కొట్టు-కుపోయాయి... పాడేరు నుండి చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారి వద్ద కల్వర్టుపై నుండి కొండబవాగు ప్రవహించడంతో చింతపల్లి నుండి పాడేరుకి రాకపోకలు స్తంభించాయి... పెదబయలు మండలంలో వరదని పుట్టు- వద్ద వాగు ఉధృతి అధికంగా ఉండడంతో 50 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.. హుకుంపేట మండలం చేదుపుట్టు- వద్ద వంతెన పైనుండి నీరు ప్రవహించడంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి... పెదబయలు మండలంలో జామి కూడా వద్ద కొండ వాగు ఉధృతి ఎక్కువగా ఉండడంతో స్థానిక గిరిజనులు గ్రామాలకు పరిమితమయ్యారు... ముంచంగిపుట్టు- మండలంలో ఉబెంగుల లక్ష్మీపురం రంగబయలు వంటి ప్రాంతాల వద్ద కొండవాగు ఉధృతి ఎక్కువగా ఉండడంతో స్థానిక గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారు... ఏజెన్సీలో పలు పర్యటక జలపాతాలు వద్ద నీటి ఉధృతి పెరగడంతో ప్రమాదకరంగా జలపాతాలు దర్శనమిస్తున్నాయి...

భారీ వర్షాలపై అధికారులతో చంద్రబాబు సమీక్ష

పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి,ఆగస్ట్ 18(సాక్ష్యం): రాష్ట్రంలో భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులకు అనుగుణంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతున్న వేళ సిఎం చంద్రబాబు అధికారులతో సమీక్షించారు. వర్షాల పరిస్థితిపై సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్రలో పరిస్థితిని సీఎస్‌కు సీఎంకు వివరించారు. అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలి. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు- చేయాలి. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. ముందస్తు సన్నద్ధత, అప్రమత్తతతో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

మంత్రి బుగ్గన అసత్య కథనాలు

విజయవాడ,ఆగస్ట్18(సాక్ష్యం): 'కాగ్' నివేదికపై వైకాపా నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డివి మభ్య పెట్టే మాటలేనని ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. వైకాపాకు అర్థం కాక అంకెలను తారుమారు చేస్తోందని విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు. జీఎస్టీ మొదలుకొని అన్నింటినీ కూటమి ప్రభుత్వంలో తక్కువ అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన సొంత ఆదాయాన్ని కూడా కలిపేసుకొని గత వైకాపా ప్రభుత్వానికి బాగా ఆదాయం వచ్చినట్లు- బుగ్గన మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

ఢిల్లీలో బిజీగా మంత్రి లోకేశ్

కేంద్రమంత్రులతో వరుస భేటీలు

ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు వినతి

బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం

విఇధ రోడ్డు ప్రాజెక్టులపై నితిన్ గడ్కరీతో చర్చలు

న్యూఢిల్లీ,ఆగస్ట్18(సాక్ష్యం): ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ- అయ్యారు. విదేశాంగమంత్రి జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు

సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు - మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇప్పటికే సూతప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు - మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు- రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ - గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు.

విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ - 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ÷-లపై ఓవర్ ఫ్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ-, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు - ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు - చెన్నయ్ రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ- కోసం కుప్పం-హోసూరు - బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ- (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ- కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ - టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

పలు జిల్లాల్లో జోరుగా కురుస్తున్న వర్షాలు

చెరువులను తలపిస్తున్న రహదారులు

రైళ్ల రాకపోకలు క్రమబద్ధీకరణ

విశాఖపట్నం,ఆగస్ట్18(సాక్ష్యం): బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.. ఇక, వాయుగుండం ఎఫెక్ట్‌తో ఉత్తరాంధ్రవ్యాప్తంగా కుండపోత వర్షం కురుస్తోంది.. ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.. అల్పపీడన ప్రభావంతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో విస్తారంగా వర్షం కురుస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో అత్యధికంగా 16.1 సెం.మీ వర్షపాతం నమోదైంది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 15.5 సెం.మీ, మాడుగుల, కె.కోటపాడులో 15 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. పంట పొలాలు నీటమునిగి నష్టపోయామని రైతులు వాపోతున్నారు. విజయనగరం జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో అధిక వర్షపాతం నమోదైంది. వంగర, మెరకముడిదాం, దత్తిరాజేరు, గజపతినగరం, గుర్ల మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. బాడంగి, వేపాడ, లక్కవరపు కోట, కొత్తవలస, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. భోగాపురం విమానాశ్రయ నిర్మిత ప్రాంతంలోని లోతట్టు- ప్రాంతాల నుంచి వర్షపునీరు రావడంతో తూడెం, చినకౌలువాడ, పెదకౌలువాడ, బైరెడ్డిపాలెం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఓడరేవు ప్రాంతమంతా వర్షం నీరు నిండి.. చేపల వ్యాపారులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాంద్రంగి, అనంతవరం, తదితర

ప్రాంతాల్లో వర్షాలకు వరినాట్లు- నీట మునిగాయి. రెండు వారాల క్రితమే నాట్లు- వేశామని రైతులు చెబుతున్నారు. పొలాల పైనుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. మరికొందరు నాట్లు- వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోనూ వర్షం విస్తారంగా కురుస్తోంది. తొండంగి మండలంలో అత్యధికంగా 55.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గొల్లప్రోలు మండలంలోని సుద్దగడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు-చేసుకోగా.. అది నీట మునగడంతో కొత్త వంతెనపై ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. గొల్లప్రోలు మండలంలో దాదాపు 1000 ఎకరాలు ముంపునకు గురైంది. గడచిన 24 గంటల్లో విశాఖలోని కాపులుప్పాడలో 15.3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.. విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరంజ్ ఎలెర్ట్ జారీ అయ్యింది.. నేడు పలు ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షపాతం నమోదయ్య అవకాశం ఉండగా.. తీరం వెంబడి ఈదురు గాలుల ప్రభావం కొనసాగుతోం.. కోస్తా తీరం వెంబడి పోర్టులకు మూడవ నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు.. వాయుగుండం ఎఫెక్ట్‌తో అప్రమత్తమైన తూర్పు కోస్తా రైల్వే శాఖ.. కేకే లైన్‌లో పలు రైళ్లు దారి మళ్లించింది.. మరికొన్ని రైళ్లు రద్దు చేసినట్టు ప్రకటించారు.. మరోవైపు, అరకు పర్యాటక రైలు ఇవాళ, రేపు రద్దు చేసినట్టు- అధికారులు ప్రకటించారు.. ఇక, దారిమళ్లిన రైళ్లను పరిశీలిస్తే.. 18515 విశాఖ - కిరండోల్ నైట్ ఎక్స్ ప్రెస్ ను దారిమళ్లించారు.. ఇప్పటికే అరకు చేరుకున్న 58501 విశాఖ - కిరండోల్ రైలును వెనక్కి రప్పిస్తున్నారు అధికారులు..

విషం చిమ్ముతున్న వైకాపా నేతలు

అదేపనిగా సొంత పత్రిక, ఛానళ్లలో తప్పుడు వార్తలు వీటిని ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలి అర్హులైన వారికే నామినేటెడ్ పదవుల పంపిణీ

అమరావతి,ఆగస్ట్18(సాక్ష్యం): నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైకాపా పని అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో వైసిపి నేతలుఅసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఖండించాలని అన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెదేపా నేతలతో సీఎం - టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ కమిటీల నియామకం తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైకాపా దుష్ప్రచారంపై స్పందించారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు.రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరోసారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని ఓ సారి వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది. వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండించకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలని సిఎం సూచించారు. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టు-కుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినే-టెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం అని అన్నారు. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలని చంద్రబాబు అన్నారు.

మహిళాభ్యున్నతికి స్త్రీశక్తి ఊతం

ఉచితబస్సుతో మహిళల్లో ఆనందం దీనిని కూడా ఓర్వలేని వ్యక్తి జగన్ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి,ఆగస్ట్18(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మహిళలు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లగలుగుతున్నారని అన్నారు. అమరావతిలో జరిగిన మీడియాతో మాట్లాడుతూ, రోజుకు 25 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సేవలు వినియోగించుకుంటు న్నారని అన్నారు. మహిళలు ఈ పథకం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం విజయాన్ని చూసి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు కడుపు

మంటతో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని మహిళలందరినీ సమాన దృష్టితో చూస్తూ కూటమి ప్రభుత్వం ఫ్రీ బస్ సదుపాయం కల్పిస్తోంది. వ్యాపారం చేసుకునేవారు, చిరుద్యోగులకు నెలకు 2 నుంచి మూడు వేలు మిగులుతుంది. మహిళలతొ పాటు- ట్రాన్స్ జెండర్‌లకు కూడా అవకాశం కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడి-కై-నా.. ఎన్ని సార్లయినా ఫ్రీ బస్ సౌకర్యం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ విజయం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇష్టమొచ్చిన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. భరతమాత అంటే కూడా గౌరవం లేని వ్యక్తి జగన్. సీఎంగా పనిచేసి కూడా కనీసం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేయలేదు. తల్లినీ, చెల్లినీ కోర్టు మెట్లెక్కించాడు. ఇలాంటి వ్యక్తి మీడియా ముందుకు వచ్చి దారుణంగా లింకులు లేకుండా మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో పింఛన్ 250 రూపాయలు పెంచడానికి సంవత్సరం పట్టింది. వెయ్యి రూపాయలు పెంచడానికి 5 ఏళ్ళు పట్టింది. ఇంట గెలవలేదు.. రచ్చ గెలవలేదు. మీకు ప్రతిపక్షహదా ఇవ్వలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీపై ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఇది చూసి జగన్‌కు అసహనం కలుగుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అర్థం చేసుకోవాలి. ప్రజలపై అక్కసుతో మాట్లాడితే, ఇప్పటికి ఉన్న 11 స్థానాలే కాదు, అవి కూడా పోతాయి అంటూ హెచ్చరించారు. అలాగే మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలపై కూడా మంత్రి సంధ్యారాణి స్పందించారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదన్నారు. జబర్దస్త్ వ్యవహార శైలిని ఇప్పటి-కైనా మార్చుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే, తిరుమల కొండపై ఫ్రీ బస్ సౌకర్యం కల్పించకపోవడానికి గల కారణాన్ని మంత్రి సంధ్యారాణి వివరించారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలి

– మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్

వరంగల్ (సాక్ష్యం న్యూస్) :భరతమాత ముద్దుబిడ్డ, తెలంగాణా తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హలులో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి వేడుక సోమవారం జరిగింది. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డా. సత్య శారద, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, కందాల శంకర్ గౌడ్ లు గౌడ సంఘాల అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రానికి చెందిన తొలి చక్రవర్తి జన్మస్థలమైన జనగామ జిల్లాకు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలన్నారు. ఎలాంటి టెక్నాలజీ అవకాశాలు లేని 400 సంహాత్సరాల క్రితమే గోల్కొండ కోటకు రాజయి 7 నెలలు పరిపాలన చేశాడని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీకి సమకాళీకుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫోర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చటాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల నాయకులు గట్టు రమేష్ గౌడ్, డా. బైరి లక్ష్మి నారాయణ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, రామగోనిసుధాకర్ గౌడ్,పోశాల పద్మ గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడ ప్రవీణ్ గౌడ్, వేముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్తుతో జాగ్రత్తలు ఎంతో అవసరం

– వర్షాలతో రైతులు, ప్రజలకు, విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు

మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) 18 ఆగస్టు విద్యుత్ భద్రతా ప్రమాణాలను పాటించకుంటే ప్రమాదాలకు ఆస్కారం మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ప్రస్తుత వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ విద్యుత్తు పట్ల ఎంతో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో భద్రతా ప్రమాణాలు పాటించినట్లయితే విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) నారాయణ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా రైతులు, గృహ వినియోగదారులతో పాటు ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ షాక్, షార్ట్ సర్క్యూట్ వంటి దుర్ఘటనలు జరగడానికి ఎక్కు వగా అవకాశం ఉంటుందని...సామాన్య ప్రజలు, విద్యాసంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. విద్యుత్తు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలు, నియమాలను జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ వివరించారు.

జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి..

విద్యుత్తు తీగలు తెగిపడి ఉన్నట్లయితే వాటిని తాకకుండా సమీపంలోని విద్యుత్తు శాఖ కార్యాలయానికి కానీ, సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలి.ఇంటి ఆవరణలో ఎర్తింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని... అదే సమయంలో ఎర్తింగ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి.జిల్లాలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో దాబాలు, భవనాలపై విద్యుత్ లైన్లకు దగ్గరగా దుస్తులు ఆరవేయకూడదు. అలాగే ఇనుప రాడ్స్‌కు విద్యుత్తు తీగలు ఉన్నట్లయితే సంబంధిత కార్యాలయానికి కానీ, అధికారులకు కానీ సమాచారం అందించి వాటిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లయితే విద్యుత్తు షాక్ రాకుండా నివారంచడానికి ఆస్కారం ఉంటుంది.వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాన్ని కానీ, వైర్లను తాకకూడదు. స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల పక్కన, విద్యుత్ లైన్ల కింద తోపుడు బండ్లు, బడ్డీ కొట్లు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుంది. దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి.రైతులు తడి చేతులతో స్టార్టర్లు, మోటార్లు పట్టుకోకూరాదు...ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే సంబంధిత విద్యుత్తు శాఖ సిబ్బందికి, అధికారులకు సమాచారం అందిస్తే వారు ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి విద్యుత్తు సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేయడం జరుగుతుంది.అలాగే ఇళ్ళల్లో కరెంట్ స్విచ్ బోర్డులను, కరెంట్‌కు సం బంధించిన వస్తువులను తడి చేతులతో తాకకూడదు. బయట పెట్టిన లైట్లు నీటిలో తడవకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.విద్యుత్తు సరఫరా జరిగే ప్రాంతాల్లోకి చిన్నపిల్లలు, వయస్సు దాటిన వారిని రాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం వర్షాకాలంలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే సమయంలో ఇళ్ళపై టీవీలు, ఫ్రిజ్, కంప్యూటర్లు, ట్యాప్‌టాప్‌లు తదితర విద్యుత్తుతో పని చేసే వస్తువులను వినియోగించకుండా నిలిపివేయడంతో పాటు ప్లగ్‌లను సైతం తొలగించినట్లయితే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి.ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు కరెంటు లైన్ కింద సెల్‌ఫోన్ కింద మాట్లాడితే కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం, తుపాను వంటి సమయాల్లో విద్యుత్ సరఫరా లైన్లు ఉన్న ఏ నిర్మాణం కింద ఆశ్రయం పొందకూడదు. ఇళ్ళు, వ్యాపార సంస్థలు, దుకాణాల్లో విద్యుత్తుకు సంబంధించిన అన్ని రకాల కనెక్షన్లు, ప్లగ్‌లు, గట్టిగా, చెక్కు చెదరకుండా ఉన్నాయో, లేదో నిర్ధారించుకోవాలని... ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఎలక్ట్రికల్ ఇంఛార్జికి కానీ, రెగ్యులర్‌గా ఇళ్ళు, వ్యాపారసంస్థలు, దుకాణాల్లో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌తో అవసరమైన మరమ్మతులు చేసుకుంటే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది. అదే సమయంలో ఎర్తింగ్ కూడా చెక్ చేసున్నట్లయితే ప్రమాదాలు జరగకుండా ఆస్కారం ఉంటుంది. విద్యుత్తు వినియోగదారులు ప్రతి ఒక్కరూ ఈ జాగ్రత్తలు పాటించినట్లయితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

– రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు – రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం

– రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి – పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు – యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్)18 ఆగస్టు వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి ఎస్పీ డి.వి శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు..ఈ వీసీ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. ఈ వీసీ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

గద్వాల ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) బడుగు బలహీనుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం ఐడిఓసిలో ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ తో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్పవీరుడని అన్నారు.సర్దార్ పాపన్న గౌడ్ కేవలం ఒక వీరయోధుడే కాకుండా,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సమాజ సంస్కర్త అని అన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పేదల కోసం ఆయన చేసిన త్యాగం,అన్యాయ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.గద్వాల్ శాసన సభ్యులు మాట్లాడుతూ,మొగల్ సామ్రాజ్యం మరియు నిజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అచంచల ధైర్యసాహసాలతో పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అర్పించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సమానత్వం,ఆత్మగౌరవం, న్యాయం కోసం ఆయన శాశ్వత ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి తరానికి గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిశిత,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన ధీరత్వానికి
ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఆగష్టు18(సాక్ష్యం న్యూస్) :పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పెద్ది మాట్లాడుతూ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం అని అన్నారు. సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని గుర్తుచేశారు. తెలంగాణ తొలిరాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహానుభావున్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి
అన్ని హంగులతో సిద్ధం చేయాలి

– జిల్లా కలెక్టర్ బియం సంతోష్

గద్వాల ఆగష్టు18(సాక్ష్యం న్యూస్) జిల్లాలో రెండు పడక గదుల(డబుల్ బెడ్ రూమ్)ఇళ్ళను అర్హులైన లబ్దిదారులకు కేటాయించేందుకు అన్ని హంగులతో మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సెప్టెంబర్ మాసం మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ప్రారంభోత్సవం చేసే విధంగా మిగిలి ఉన్న అన్ని పనులను వారం రోజులలో పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని దాదర్ పల్లి వద్ద నిర్మించిన 715 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలని,విద్యుత్తు, కుళాయిలకు నీటి కనెక్షన్లు,పెయింటింగ్ పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ పునఃపరిశీలించుకుని లబ్ధిదారుల మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేయాలన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సముదాయాల వద్ద రోడ్లు,డ్రైనేజీలు,పారిశుద్ధం పనులను చేపట్టి సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభోత్సవానికి అన్ని హంగులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డి.ఈ. కాశీనాథ్, ఈ.ఈ పి.ఆర్ దామోదర్, విద్యుత్ శాఖ డి ఈ తిరుపతిరావు,మున్సిపల్ కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అపశృతి.. విద్యుత్ షాక్‌తో ఐదుగురి మృతి..

- నలుగురికి తీవ్ర గాయాలు

సికింద్రాబాద్, ఆగస్టు 18 (సాక్ష్యం)... హైదరాబాద్ నగరంలోని రామంతాపూర్ గోకుల్ నగర్ లో విషాదం చోటుచేసుకుంది. కృష్ణాష్టమి వేడుకల్లో విద్యుత్ షాక్ తగిలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషాదకర సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా, ఆదివారం రాత్రి స్థానికంగా రథయాత్ర జరిగింది. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురైంది. దీంతో ఆ వాహనాన్ని కొందరు యువకులు పక్కకు లాగుతున్నారు. ఆ సమయంలో తొమ్మిది మంది యువకులకు లెవెన్ కె.వి విద్యుత్తు వైర్ల కారణంగా కరెంట్ షాక్ తగిలింది. వీరిలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రథానికి విద్యుత్ తీగలు తగలడంతో ఈ పెను విషాదం సంభవించింది. రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా పడిపోయారు. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో ఓల్డ్ రామంతపూర్ కు చెందిన రఘు కుమారుడు కృష్ణయాదవ్ (21), ఓల్డ్ రామంతపూర్ కు చెందిన వెంకటయ్య కుమారుడు సురేశ్ యాదవ్(34), రామంతపూర్ శారద నగర్ కు చెందిన అంజి రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి (35), హబ్సిగూడ కు చెందిన ప్రభాకర్ కుమారుడు రుద్రవికాస్ (39), హబ్సిగూడ రవీంద్ర నగర్ కు చెందిన నారాయణరెడ్డి కుమారుడు రాజేంద్ర రెడ్డి (45) ఉన్నట్లు గుర్తించారు. గాయాలకు గురైన వారిలో గోల్నాకకు చెందిన గణేష్, ఓల్డ్ రామంతపూర్ కు చెందిన సుర్వ రవీందర్, ఓల్డ్ రామంతపూర్ కు చెందిన మహేష్, నాగోల్ కు చెందిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కాగా మృతి చెందిన వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గన్ మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. స్థానిక ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నారు.

హే కృష్ణా..

ఆ వంశంలో ఒకే ఒక్కడు..రథానికి షాక్ కొట్టి చనిపోయాడు.. కన్నీళ్లు తెప్పిస్తున్న రామంతాపూర్ ఘటన హే కృష్ణా ఏమిటీ ఈ ఘోరం తండ్రి చూస్తుండగానే కుప్పకూలిన కొడుకు..తండ్రి కండ్లముందే కొడుకు మరణం. అప్పటివరకు తనతో కలిసి బాధ్యత నెత్తినేసుకొని కార్యక్రమం నడిపించిన కొడుకు ఒక్కసారిగా మృత్యువాడికి చేరడంతో ఆ తండ్రి వేదన అంతా ఇంతా కాదు..ఒకే ఒక్క కొడుకు.. వంశానికి కొక్కడు.. ఆ కుటుంబ పరిస్థితిని తలుచుకుంటే కంటనీళ్లు రాకుండా ఉండవు. 24యేళ్ల కృష్ణయాదవ్ వాళ్ల ఫ్యామిలీకి ఒకేఒక్క మగపిల్లాడు. 24 యేళ్లు నిండకముందే నిండు నూరేళు నిండాయా కొడుకా అంటూ.. కన్నవాళ్లు, బంధువుల రోదనలు అందరిని కలచివేశాయి. రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనలో చనిపోయిన కృష్ణయాదవ్.. బాబాఇ, పెద్దనాన్నలకు కూడా అమ్మాయిలే..వంశానికి ఒకేఒక్కడు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

రామంతాపూర్‌లో ఉద్రిక్తత..

రామంతాపూర్ గోకులే నగర్ లో ఐదుగురి మృతితో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని బాధితుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు, వారికి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన విద్యుత్ శాఖ సీఎండీని బాధితులు, స్థానికులు అడ్డుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదంలో చనిపోయిన ఐదు కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. ప్రతి కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అక్కడ పోలీసులు భారీగా మోహరించారు.

నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత సుభాష్ చంద్రబోస్

- మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి స్వేచ్ఛ కోసం పోరాడటానికి, దేశంలోని యువతకు నాణ్యమైన జీవితాన్ని అందించడానికి ప్రజలను చైతన్య పరిచిన స్ఫూర్తి ప్రదాత సుభాష్ చంద్రబోస్ అని మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాలించిన మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌కు ప్రాణం పోసి, 'తుమ్మే ముర్ఝే ఖూన్ దో, మై తుమ్‌హే ఆజాదీ దూంగా' అంటూ యుద్ధానికి పిలుపునిచ్చిన యోధుడనీ కొనియాడారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన ఆ మహనీయుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న, ఎమ్మెల్యే పి ఏ బి.శ్రీనివాస్ గౌడ్, పి ఆర్ ఓ గోపాల్, వెంకటేశ్వర్ రెడ్డి, టిఎంఆర్ యువ నాయకులు అమ్మపల్లి బాలు, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అంబటి రమేష్, క్యాంప్ ఆఫీస్ సిబ్బంది నందిపేట తిరుపతయ్య, ప్రసాద్, రాజేష్, ఫయాజ్ పాల్గొన్నారు.

అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆధునిక వృత్తి విద్యా కోర్సులలో స్పాట్ అడ్మిషన్లు

- టాటా కన్సల్టెన్సీ ద్వారా ఖచ్చితమైన ప్లేస్మెంట్ - విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి - అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డిమండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఎ.టి.సి గోడ పత్రికను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ రమేశ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలోని ఐ.టి.ఐ కళాశాలలో ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను ఆగస్టు 28 వరకు అవకాశం కలదు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని అన్ని ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట ప్రాంతంలో ఐ.టి.ఐ కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ చేయకున్నా నేరుగా కళాశాలకు వెళ్ళి దరఖాస్తు చేసుకొని సీటు పొందవచ్చు అన్నారు. నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (34 సీట్లు), బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (5 సీట్లు) ఇంజనీరింగ్ డిజైన్ (10 సీట్లు) అడ్వాన్స్ సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ (1 సీట్లు) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(8 సీట్లు) ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు ఐ.టి.ఐ కి సంబంధించి డ్రాఫ్ట్ మెన్ సివిల్ 9 ఖాళీలు, కంప్యూటర్ ఆపరేటర్ 29 సీట్లు ఖాళీ ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లేదా ఇంటర్మీడియర్, బి.టెక్ చేసిన విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకొని సీట్లు పొందవచ్చు అన్నారు. కోర్సు పూర్తి అయిన తర్వాత టాటా కన్సల్టెన్సీ వారు ప్రాంగణ నియామకాలు చేసుకుంటారని అందువల్ల వనపర్తి జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు తో పాటు జిల్లా లేబర్ ఆఫీసర్ బి. వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జానీ పాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం నిర్మాణానికి తొలి అడుగు

- క్రీడా మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని అధునాతన మినీ స్టేడియం నిర్మాణం చేసేందుకు మైదానంలో శిథిలావస్థకు చేరిన జూనియర్ కళాశాలతో పాటు మైదానం మధ్యలో ఉన్నటువంటి భవనాలను వెంటనే తొలగించి అన్ని వస్తువులు కూడిన మినీ స్టేడియం కావాలన్నా ఈ ప్రాంత ప్రజల కలను నిర్వహించేందుకు రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించి శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రివాధిక శ్రీహరి అధికారులకు ఆదేశించారు. దీంతో సోమవారం ఉదయం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని నిరుపయోగంగా ఉన్న భవనాలను పరిశీలించారు. నూతన మినీ స్టేడియం నిర్మాణం కోసం ఎన్ని ఎకరాల స్థలం అవసరం ? ప్రస్తుతం మైదానం ఎన్ని ఎకరాలలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన మినీ స్టేడియం మ్యాప్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతమున్న స్టేడియం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం భవనాలను తొలగించే విషయమై ఆమె అధికారులతో చర్చించారు. మైదానంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనాలను కలెక్టర్ వర్షంలోనే పరిశీలించారు. జూనియర్ కళాశాలకు సంబంధించిన ఒక భవనం శిథిలావస్థకు చేరిందని, మరో భవనం బాగుందని డీ వై ఎస్ ఓ వెంకటేష్ కలెక్టర్ కు తెలపగా భవనాలను ఆమె చూశారు. జూనియర్ కళాశాల లో మొత్తం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా 500 మంది విద్యార్థులు చదువుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. కొత్తగా కళాశాలలో ఎలాంటి నిర్మాణ పనులు చేయించవద్దని ప్రిన్సిపల్ కు ఆమె తెలిపారు. జూనియర్,డిగ్రీ కళాశాలలను ప్రైవేట్ భవనాలకు షిఫ్ట్ చేయాల్సి వస్తుందని కలెక్టర్ సూచించడంతో జూనియర్ కళాశాలను సమీపంలోనే ఉన్న ఓ ప్రైవేట్ భవనంలోకి షిఫ్ట్ చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినట్లు డీ వై ఎస్ ఓ కలెక్టర్ కు తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాల ను కూడా ప్రైవేట్ భవనంలోకి మార్చాల్సి వస్తుందని అందుకు అనుకూలమైన భవనాన్ని చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మైదానంలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని కూడా ఆమె పరిశీలించారు. నూతన మినీ స్టేడియం నిర్మాణానికి ఉన్నత విద్యా శాఖ, క్రీడా శాఖ ఉన్నతాధికారుల సమన్వయం అవసరమని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో ఈ ప్రాంత ప్రజలు కలగంటున్నా అధునాతన మినీ స్టేడియం నిర్మాణానికి తొలి అడుగు పడిందని క్రీడాప్రియులు, క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్,మున్సిపల్ కమిషనర్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ శేషగిరి,పీఆర్ డీఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులను తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి

- కోప్పునూరు ఎస్సీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి

చిన్నంబావి మండల. ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, అన్నారు. చిన్నంబావి : మండల పరిధిలో గల కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో సోమవారం ఉదయం ప్రేయర్ లో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి,సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ - సుభాష్ చంద్ర బోస్ 1897,జనవరి 23 రోజు ఒరిస్సా లోని కటక్ లో జన్మించారు.సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను మన దేశం నుంచి తరిమికోట్టగలమని విశ్వశించి చివరివరకు అదేబాటలో నడిచిన సమరయోధుడు.ఈ విషయంలో గాంధీజీతోనే విబేదించిన దీశాలి.ఆయన సిద్ధాంతాలు నమ్మి వచ్చిన కొందరు ఉత్సాహవంతులైన వారితో కలిసి,భారత జాతీయ సైన్యం,ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించి,దాస్య శృ%శీ%ఖలాల్లో మగ్గుతున్న భారతీయులకు అభయహస్తం అందించి వారిలో నూతనోత్తేజం నింపారు.బ్రిటిష్ వారికి సింహాస్వప్నమై స్వాతంత్ర పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు.స్వాతంత్రం ఒకరిస్తే వచ్చేది కాదు.పోరాడి సాధించుకునేది.అందుకే,యువతరం ముందడుగు వేస్తేనే నవశకం మొదలవుతుంది అన్నారు.1945 ఆగష్టు లో రైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారని కొందరు,ఆ ప్రమాదం నుంచి బయటపడి అజ్ఞాతం లోకి వెళ్ళారని మరికొందరు అంటారు.అన్యాయం,అక్రమంలో రాజీపడటమే అన్నిటిని మించిన నేరం అని నమ్మిన ఆ త్యాగమూర్తికి ఆయన వర్ధంతి సందర్భంగా మనందరం నివాళి అర్పిద్దాం అన్నారు.అనంతరం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ - పాపన్న గౌడ్ ప్రస్తుత జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ అనే గ్రామంలో 1650 సంవత్సరం ఆగష్టు 18 న జన్మించారు.మొదట వృత్తిపరంగా కల్లు గీసే పాపన్న క్రమంగా 17వ శతాబ్దంలో తెలంగాణ విప్లవ వీరుడై,బడుగు,బలహీన వర్గాలను ఏకంచేసి,గోల్కొండ కోట జయించి రాజ్యాధికారాన్ని బలహీనలకే కట్టబెట్టారు.మొగల్స్ మరియు ఆనాటి బూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడాడు.అతడిని కొందరు బందిపోటుగా,దారి దోపిడి దారునిగా చిత్రీకరిస్తే,మరికొందరు పెద్దలను దోచి,పేదలకు పంచితే తప్పేమిటని అంటారు.పాపన్న 1710 సంవత్సరంలో మరణించారు.ఆయన చేసిన త్యాగాలను గుర్తెరిగి మన తెలంగాణ ప్రభుత్వం ఈరోజు పాపన్న జన్మదినాన్నీ అధికారికంగా నిర్వహించడమే కాకుండా,ఆయన విగ్రహాన్ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు.ఈరోజు ఒకరు దేశ స్వాతంత్రం కొరకు పోరాడితే,మరొకరు తెలంగాణ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేశారు.వారు దేశానికి,రాష్ట్రానికి త్యాగాలను మనం ఎప్పటికి మరవరాదన్నారు.సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- పెండింగ్ లేకుండా చూసుకోవాలి - జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసహాయం అందజేత

చిట్యాల ఆగస్టు 18(సాక్ష్యం) చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన గోలి ఇందిరమ్మ సంతాప సభలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ అనంతరం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారము ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,గోలి నరసింహ,టేకుల అంజిరెడ్డి, జనగాం సత్యనారాయణ,ఏనుగు సుధాకర్ రెడ్డి,కాటం సత్తయ్య,గోలి శంకరయ్య,గుర్రం జంగయ్య, దేశబోయిన మల్లేష్,గోలి మహేష్ వట్టిపల్లి మల్లేష్,దాసరి రాజు,గోలి నరేష్,గోలి కృష్ణయ్య, అరూరి శివకుమార్,బైకానీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు

– బోనాలతో గ్రామంలో పండుగ శోభ సంతరించుకుంది

చిట్యాల ఆగస్టు 18(సాక్ష్యం) చిట్యాల మండలం నేరడ గ్రామంలో సోమవారం నాడు కాటమయ్య బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలోని గౌడ కులస్తులు ఉదయం డప్పు చప్పులతో గ్రామంలో వీధి వీధిన మామిడి తోరణాలు అలంకరించి కంఠమహేశ్వర స్వామి బోనాల కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మహిళలు యువతులు అందంగా అలంకరించిన బోనాలను డప్పు చప్పులతో యువకుల నృత్యాలతో శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనం సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న
ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 సాక్ష్యం న్యూస్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375వ జయంతి వేడుకలు అధికారికంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యు కె.అనిల్ కుమార్‌తో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని సామాన్య కుటుంబంలో పుట్టి, అతి గొప్ప స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు శక్తి అని నిరూపించారని అన్నారు. నిజాం పాలన పై తిరుగుబాటు చేసి వారి ఆగడాల కు అడ్డుకట్ట వేసేందుకు యుద్ధం చేసి గుణపాఠం చెప్పారన్నారు. ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం అన్నారు. ఆయన పోరాటం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అందుకే సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదన్నారు. గౌడ కులస్తులు వృత్తిని ప్రేమిస్తూ...పిల్లలను బాగా చదివించుకోవాలని, మీరు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడితేనే రాష్ట్రం దేశం బాగుపడుతుందని గౌడలకు అభినందనలు! శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.సి.సంక్షేమ అధికారి నరసింహాస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం పిహెచ్ సీని
సందర్శించిన డిప్యూడి డీఎంఅండ్ హెచ్ఓ

ఖానాపురం ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) : వరంగల్ జిల్లా ఖానాపురం పీహెచ్ సీని సందర్శించిన డిప్యూడి డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. జాతియ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీల నమోదు, తప్పనిసరి ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలు అయ్యేటట్లు చూడాలన్నారు. ఖానాపురం మండలం వజీనేపల్లిలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా సంవత్సరానికి రెండు సార్లు వేసుకోవాలన్నారు. ఆ మాత్రలుతీసుకొనట్లయితే విద్యార్థులలో కడుపునొప్పి, వికారం, వాంతులు, అలర్జీ రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, బరువు తగ్గడం లాంటి సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ సమస్యల వల్ల విద్యార్థులు సరిగా చదువుకోలేరని అందుకోసమే తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని చెప్పారు. గోళు ్లశుభ్రంగా,ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని తినేముందు, బాత్రూం పోయి వచ్చిన ప్రతిసారి తప్పనిసరిగా చేతులను సబ్బుతో కడుక్కోవాలని కోరారు. అలాగేగత నాలుగు రోజులుగా స్కూల్లో కిషోర రక్ష ప్రోగ్రాం జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. కిషోర్ రక్ష ప్రోగ్రాం విద్యార్థుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం విద్యార్థులకు అన్ని రకాల వైద్య సేవలు వైద్య పరీక్షలు అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడటం ముఖ్యంగా రక్తహీనత లేకుండా చేయడం మంచి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఈ ప్రోగ్రామ్ రూపొందించారని తెలిపారు. అందరూ తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని మళ్లీ మూడు నెలల తర్వాత మళ్లీ పరీక్షలు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన డాక్టర్ సునీత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, ఆర్ బిఎస్ కె ఫార్మసీ ఆఫీసర్ అన్నపూర్ణ ,దివ్య, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్ హెల్త్ అసిస్టెంట్ లు గొడిశాల భాస్కర్, జ్యోతి ,ఆశా జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ జయశ్రీ స్కూల్ ఫార్మసీ ఆఫీసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం

చిట్యాల అగస్ట్ 18(సాక్ష్యం) చిట్యాల మండలము జాతీయ రహదారి 65 పై పెద్ద కాపర్తి గ్రామం నుండి చిట్యాల వరకు భారీగా 5 కిలోమీటర్ల మేరట్రాఫిక్ జామ్ కావడం జరిగింది. వరుసగా సెలవులు రావడంతో పట్టణాల నుండి గ్రామాలకు తరలి వెళ్లి సెలవుల ముగియడం తోఆదివారం నాడు తిరిగి పట్టణాలకు ప్రయాణ సమయంలో పెద్ద ఎత్తున వాహనాల రాక తో పెద్ద కాపర్తి గ్రామం వద్ద జాతీయ రహదారిపై నిర్మాణం చేస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడం జరిగింది.

ఘనంగా సర్దార్
సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

కోదాడ ఆగస్టు 18 (సాక్ష్యం)
ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం గౌడ జాతి ముద్దుబిడ్డ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక భాష నిలయం గ్రంథాలయం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,పెద్దలు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన గారికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

పనిలో అలసత్వం
వహిస్తే ఉపేక్షించేది లేదు

మెప్మా పిడి సిహెచ్ హనుమంత్ రెడ్డి

కోదాడ ఆగస్టు 18: (సాక్ష్యం) కోదాడ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా పిడి సిహెచ్ హనుమంత్ రెడ్డి సోమవారం మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్లో మెప్మా సిబ్బంది, ఆర్పీల పనితీరును పర్యవేక్షించి కొత్త సంఘాల ఏర్పాటు, వీధి విక్రయదారుల సంఘాల ఏర్పాటు,. బ్యాంకు నుండి తీసుకున్న రుణాల పైన బకాయి పడ్డ సంఘాల పైన పర్యవేక్షణ చేసి మెప్మాను అగ్ర భాగాన ఉంచాలని సూచించారు. సిబ్బంది ఆర్పీలు పనిచేయని వారిని తక్షణమే వెదురు నుండి తొలగిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఓ వెంకన్న, శ్రీనిధి మేనేజర్ రామారావు, సి ఎల్ ఆర్ పి రాణి, విజయ రాణి, టి ఎస్ ఆర్ పి చంద్రిక, డేటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీలో రాణిస్తున్న
కోదాడ ఫోటోగ్రాఫర్ ఎంవిఆర్ శర్మ

రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు

కోదాడ ఆగస్టు 18 (సాక్ష్యం) కోదాడ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ ఎం వి ఆర్ శర్మ రాష్ట్రస్థాయిలో పలు అవార్డులు గెలుచుకున్నారు. ఫోటోగ్రఫీలో రాణిస్తున్న శర్మ పలు పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో అవార్డులు గెలుచుకున్నారు. ఆగస్టు 19 అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శర్మకు పలువురు అభినందనలు తెలిపారు. ఫోటోగ్రఫీలో రాణిస్తూ మరిన్ని పతకాలు సాధించాలని కోరారు.

రైల్వే కార్మికుల అభివృద్ధికి సొసైటీ కృషి మరువలేనిది

సికింద్రాబాద్, ఆగస్టు 18 (సాక్ష్యం)...దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 86వ వార్షిక సమావేశాన్ని మెట్టుగూడలోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన 18 నెలల కాలంలో సొసైటీ తరఫున చేసిన సేవలను వివరించారు.సొసైటీ అధ్యక్షుడు సిహెచ్ స్వామి మాట్లాడుతూ సొసైటీలో రైల్వే ఉద్యోగులు దాదాపు 42,000 మంది ఖాతాదారులుగా కొనసాగుతున్నారని తెలిపారు.సొసైటీలో ఉన్న అందరూ ఆర్థికంగా బలపడాలని గడిచిన కొన్ని ఏళ్లుగా వివిధ రూపాలుగా లోన్లు ఇస్తూ వారి కుటుంబాలకు బాసటగా సొసైటీ తరఫున నిలిస్తున్నామని అన్నారు.సొసైటీ బలపడడానికి ఈ సమావేశంలో ఎన్నో కీలకమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు.సొసైటీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయాలను వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల రైల్వే కార్మిక నాయకులు,రైల్వే కార్మికులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హైదరాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్‌గా
బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్ వర్మ

సికింద్రాబాద్, ఆగస్టు 18 (సాక్ష్యం)... సంతోష్ కుమార్ వర్మ సోమవారం దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1995 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వేస్ సర్వీస్ ఆఫ్ స్టోర్స్ (ఐ.ఆర్.ఎస్.ఎస్.)కు చెందినవారు. ఈ పదవి బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీలో జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. సంతోష్ కుమార్ వర్మ మదన్ మోహన్ మాలవ్య యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఎం. ఎం. యూ. టి) నుండి బి. ఈ (మెకానికల్) మరియు ఐ. ఐ. టి /కాన్పూర్ నుండి ఎం. టెక్ పూర్తి చేశారు. వారు సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సీనియర్ డి.ఎం.ఎం. ,నాగపూర్ బీ సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (కోర్)/ ప్రయాగ్ రాజ్ లో డిప్యూటీ సి .ఎం.ఎం., రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ స్టాండర్డైజేషన్ ఆర్గనైజేషన్ (ఆర్.డి. ఎస్. ఓ), లక్నో లో డైరెక్టర్/స్టోర్స్ బీ నార్త్ వెస్ట్రన్ రైల్వే/అజ్మీర్లో చీఫ్ మెటీరియల్స్ మేనేజర్బీ సౌత్ వెస్ట్రన్ రైల్వేలోని హుబ్లి డివిజన్ కు అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ మొదలైన వివిధ పదవులలో సేవాలను అందించారు. వారు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐ.ఎస్.బి)హైదరాబాద్, ఐ.ఎన్.ఎస్.ఏ. డి/సింగపూర్ ఐ.సి.ఎల్ ఐ. ఎఫ్ మలేషియా వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి శిక్షణ పొందారు.

రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత పై సమీక్ష నిర్వహించిన
దక్షిణ మధ్య రైల్వే జనరల్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

సికింద్రాబాద్, ఆగస్టు 18 (సాక్ష్యం) దక్షిణ మధ్య రైల్వే జనరల్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతకై తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నూతన ట్రాక్‌ల నిర్మాణం , సిగ్నల్ పనులు మొదలైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను చేపట్టేటప్పుడు అనుసరించాల్సిన భద్రతాపరమైన అన్ని జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా షార్ట్‌కట్ మెథడ్స్ లను పూర్తిగా నివారించాలని ఆయన పునరుద్ఘాటించారు. జనరల్ మేనేజర్ రైళ్లు సజావుగా నడపడానికి మరియు అగ్నిమాపక యంత్రాలు వంటి అన్ని భద్రతా పరికరాల లభ్యతను నిర్ధారించడానికి జోన్ వ్యాప్తంగా చేపట్టిన వివిధ భద్రతా డ్రైవ్‌లను కూడా సమీక్షించారు. సిబ్బంది పనివేళలపై జనరల్ మేనేజర్ చర్చిస్తూ, ఒక క్రమబద్ధమైన అధ్యయనం నిర్వహించాలని విధుల్లో ఉన్న సిబ్బందికి సరైన సమయం విరామంలో సరైన విశ్రాంతి అందించడంపై దృష్టి సారించి ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు తరువాత, దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ చేతనా నంద్ సింగ్,ఆగస్టు 18 నుండి నవంబర్ 17 వరకు జోన్ చేపడుతున్న విజిలెన్స్ అవగాహన ప్రచారంపై క్లుప్తంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రచార సమయంలో దృష్టి సారించవలసిన వివిధ అంశాలను ఆయన వివరించారు. వాటిలో ప్రధానంగా ఆస్తి నిర్వహణ మరియు డిజిటల్ చొరవలు అనేవి దృష్టి కేంద్రీకరించవలసిన అంశాలని తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు18 (సాక్ష్యం న్యూస్) బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్ అన్నారు. సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతితులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ మొఘల్ రాజులను ఎదుర్కొని, అప్పుడు ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఇండియన్ రాబిన్ హుడ్ గా అభివర్ణించారు. ధనవంతులను దోచి పేద అణగారిన వర్గాలకు పంచిపెట్టారని గుర్తుచేసారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నేడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాలో శిథిలావస్తలో ఉన్న సర్వాయి పాపన్న కోటను అభివృద్ధి చేసేందుకు రూ. 4.7 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లా పేరును సర్వాయి పాపన్న పేరుగా మార్చాలాలని ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి పట్టణంలో బి.సి వసతి గృహం అద్దె భవనాల్లో కొనసాగుతుందని, ప్రభుత్వం ద్వారా 1.5 ఎకరాల స్థలం కేటాయిస్తే మంచి వసతి గృహం నిర్మాణం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వనపర్తి గద్దర్ రాజారాం సర్వాయి పాపన్న గౌడ్ పై పాడిన పాట అందరిని ఆకర్షించింది. ఆర్డీఓ సుబ్రమణ్యం, బి.సి.సంక్షేమ శాఖ అధికారి పాండు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అధిక మైలేజ్, మెరుగైన ఫీచర్లు కలిగిన

7- సీటర్ MPVలు

భారత్‌లోని కార్ల వినియోగదారులు అధునాతన ఫీచర్లు, ఆకర్షణీయమైన డిజైన్, భద్రతతో కూడిన కొత్త కార్ల గురించి ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో 7-సీటర్ వాహనాలు (affordable 7 seater cars) అందుబాటులో ఉన్నాయి.

వాటిలో 5 వాహనాల జాబితాను మీకు అందిస్తున్నాం.

కియా కారెన్స్ : కియా కారెన్స్ మెరుగైన భద్రతను అందిస్తుంది. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, డౌన్‌హిల్ బ్రేక్ కంట్రోల్, ఆల్‌వీల్ డిస్క్ బ్రేక్, టైర్ ప్రెజర్ మానిటర్, రియర్ పార్కింగ్ సెన్సార్‌లు, ABS- యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్ సహా మరిన్ని భద్రతా లక్షణాలను సహా మెరుగైన బిల్డ్ క్వాలిటీని కలిగి ఉంటుంది.

కియా కారెన్స్ కారు రెండు పెట్రోల్ ఇంజిన్‌లను కలిగి ఉంటుంది.

1.5 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ ఇంజిన్ 113bhp శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అదే 1.5 లీటర్ టర్బో ఇంజిన్ 158bhp శక్తి మరియు 253 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. నేచురల్ ఆస్పిరేటెడ్ ఇంజిన్ 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో మాత్రమే అందుబాటులో ఉంటుంది. టర్బో ఇంజిన్‌లో 6-స్పీడ్ iMT క్లచ్‌లెస్ ట్రాన్స్‌మిషన్ మరియు 7-స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌ను కలిగి ఉంటుంది. మరియు కియా కారెన్స్ 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్.. 113bhp శక్తి మరియు 250Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ క్లచ్‌లెస్ గేర్‌బాక్స్ 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ జతచేయబడింది.

రెనాల్ట్ ట్రైబర్ : రెనాల్ట్ ట్రైబర్ ప్రస్తుతం మార్కెట్లో అత్యంత సరసమైన MPV ల్లో ఒకటిగా ఉంది. ఈ ఎంపీవీ.. భారత్‌లో రెనాల్ట్ యొక్క అత్యధికంగా అమ్ముడవుతున్న వాహనంగా ఉంది. ఈ కారు 1.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో 71 bhp శక్తి, 96Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 5-స్పీడ్ AMTతో జతచేయబడింది.

భద్రతా పరంగా ట్రైబర్ గ్లోబల్ NCAP క్రాష్ టెస్టుల్లో 4- స్టార్ రేటింగ్‌ను అందుకుంది. ఫలితంగా సురక్షితమైన ఎంపీవీగా గుర్తింపు పొందింది. రెనాల్ట్ MPV 8 – అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, కూల్ గ్లోవ్ బాక్స్ మరియు సెంటర్ కన్సోల్‌తో వస్తుంది. మారుతి సుజుకి ఎర్టిగా / టయోటా రూమియన్ : మారుతి సుజుకి ఎర్టిగా. టయోటా రూమియన్ రెండు కూడా మూడు వరుసల సెడాన్‌లు. ఈ ఎంపీవీ 1.5 లీటర్ ఇంజిన్ 102bhp శక్తి, 136.2Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ రెండు కార్లు రెండు గేర్‌బాక్స్‌లను కలిగి ఉంటాయి. మరియు 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్, ప్యాడిల్ షిఫ్టర్లలతో కూడిన 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో జతచేయబడుతుంది.

ఈ రెండు ఎంపీవీలు 7-అంగుళాల టచ్‌స్క్రీన్‌ను కలిగి ఉంటుంది. వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో మరియు ఆపిల్ కార్‌ప్లేను సపోర్టు చేస్తాయి. భద్రత పరంగా డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, EBD మరియు బ్రేక్ అసిస్ట్‌తో కూడిన ABS- యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్, రియర్ పార్కింగ్ సెన్సార్, రెండో వరుసలో ISOFIX చైల్డ్ సీట్ యాంకరేజ్‌లను కలిగి ఉంటుంది.

మహీంద్రా బొలెరో నియో : మహీంద్రా బొలెరో నియో కారు కేవలం డీజిల్ ఇంజిన్ వేరియంట్‌లోనే ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ కారు 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ 99 bhp శక్తి, 260 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ డీజిల్ ఇంజిన్ 5-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేయబడి ఉంటుంది.

సిట్రయెన్ C3 ఎయిర్‌క్రాస్ : సిట్రోయెన్ ప్రస్తుతం మిడ్ రేంజ్ SUVలను ఉత్పత్తి చేసే ఏకైన సంస్థగా ఉంది. C3 ఎయిర్‌క్రాస్ 5-సీటర్ మరియు 5+2 సీట్లలో అందుబాటులో ఉంది. ఈ కారు 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 109 bhp శక్తి, 190Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది. ఈ వాహనం 18.5 kmpl మైలేజీని ఇస్తుంది. మరియు 10- అంగుళాల టచ్‌స్క్రీన్‌ను కలిగి ఉంటుంది. వైర్డ్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లేను సపోర్టు చేస్తుంది. మరియు మాన్యువల్ ఏసీ, ట్విన్ ఎయిర్‌బ్యాగ్, టైర్ ప్రెజర్ మానిటర్ ఉన్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్ల హవా నడుస్తుంది. ముఖ్యంగా యువత స్మార్ట్‌ఫోన్లను అధికంగా వాడుతున్నారు. అంతేకాదు అందులో వచ్చే యాప్స్‌ను ఇష్టపడుతున్నారు.

త్వరలోనే మార్కెట్‌లో

స్మార్ట్‌ఫోన్ల జాతర

గతంలో ఫోన్ అంటే కేవలం మెసేజ్‌లు, ఫోన్లకు మాత్రమే వాడేవారు. కానీ పెరిగిన టెక్నాలజీ ప్రకారం స్మార్ట్‌ఫోన్లు ఆరంగేట్రం చేయడంతో ప్రతి అవసరానికి స్మార్ట్ ఫోన్ తప్పనిసరైంది. ఈ నేపథ్యంలో యువత నుంచి వచ్చిన అనూహ్య డిమాండ్ మేరకు అన్ని కంపెనీలు సరికొత్త ఫోన్స్‌ను లాంచ్ చేస్తున్నాయి. ప్రస్తుతం మనం 2023 చివర్లో ఉన్నాం. ఈ నేపథ్యంలో ఈ నెలతో పాటు వచ్చే ఏడాది అంటే 2024 మార్కెట్‌లో రిలీజవ్వబోయే ఫోన్స్‌పై ఓ లుక్కేద్దాం.

వన్‌ప్లస్ 12

వనప్లస్ 12 ఫోన్ డిసెంబర్ 5న చైనాలో రిలీజ్ అవ్వనుంది. ఈ ఫోన్ భారత్‌లో జనవరి 23, 2024లో రిలీజ్ అవ్వనుంది. ఈ ఫోన్ భారతదేశంలో వన్ ప్లస్ 11 5జీ కంటే ఎక్కువ ధర ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఐక్యూ 12 5జీ

ఐక్యూ 12 5జీ ఫోన్ డిసెంబర్ 12న భారతదేశంలో రిలీజ్ అవ్వనుంది. స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 చిప్‌సెట్‌తో పని చేస్తుంది. 50 ఎంపీ ప్రైమరీ, 50 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 64 ఎంపీ పెరిస్కోపిక్ లెన్స్‌తో ఫోటోగ్రఫీ ప్రియులకు మంచి ఎంపికగా ఈ ఫోన్ ఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్ అమెజాన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనుంది. అలాగే ఈ ఫోన్ ధర రూ.60,000 లోపు వరకూ ఉంటుంది.

రియల్ మీ జీటీ 5 ప్రో

రియల్‌మీ జీటీ 5 ప్రో ఫోన్ 8 జెన్ 3 చిప్‌సెట్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ డిసెంబర్ 7న చైనాలో రిలీజ్ కానుంది. అయితే ఈ ఫోన్ భారతదేశంలో ఎప్పుడు లాంచ్ అవుతుందో? అనే వివరాలు తెలియరాలేదు. అయితే ఈ ఫోన్ వచ్చే ఏడాది భారత్‌లో లాంచ్ కానుంది. అలాగే ఈ ఫోన్ ధర రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ ఉండవచ్చు.

రెడ్‌మీ నోట్ 13 ప్రో ప్లస్

రెడ్‌మీ నోట్ 13 ప్రో ప్లస్ ఫోన్ మిడ్ రేంజ్ సిరీస్‌లో అత్యంత అనువైన ఫోన్‌గా దీన్ని లాంచ్ చేస్తున్నారు. ఈ ఫోన్ జనవరి 2024లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఫోన్ ఇప్పటికే చైనాలో అందుబాటులో ఉంది. ఈ ఫోన్ ధర రూ.15 వేల లోపు అందుబాటులో ఉండవచ్చు. భారతదేశంలో రెడ్‌మీ నోట్ 13 ప్రో ప్లస్ టాప్-ఎండ్ ఫోన్ రూ.30 వేల వరకూ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

మీ ఫోన్ లో బ్యాటరీ త్వరగా అయిపోతోందా?

శాంసంగ్ గెలాక్సీ ఫోన్ వినియోగదారులు 85% చార్జ్ కాగానే వెంటనే చార్జర్ వైర్ ను రిమూవ్ చేయాలని ఆ సంస్థ సూచిస్తోంది. అయితే ఇది మనం తరచూ మాన్యువల్ గా పర్యవేక్షించడం కష్టతరమవుతుంది. అయితే ఫోన్లలోనే శాంసంగ్ ఒక ఆప్షన్ ను అందించింది.

మామూలుగా మొబైల్ ఫోన్ లో కొత్తలో చార్జింగ్ బాగా వస్తాయి. కానీ రాను రాను మొబైల్ యూజ్ చేసే కొద్దీ ఫోన్ లో త్వరగా చార్జింగ్ అయిపోతూ ఉంటుంది. ఫోన్ కొన్నా మొదట్లో 100% చార్జింగ్ ఒకరోజు లేదా రెండు రోజులు వస్తే మొబైల్ పాత బడే కొద్దీ 100% చార్జింగ్ ఒకరోజు లేదంటే కొన్ని గంటలు మాత్రమే వస్తూ ఉంటుంది.అలాంటప్పుడు సెల్ ఫోన్ తయారీ సంస్థలు సూచించిన నియమాలను పాటించాలి. వాటితో పాటుగా టెక్ నిపుణులు చెప్పిన సలహాలను కూడా పాటించాలి. మరి మీ ఫోన్ కూడా త్వరగా బ్యాటరీ అయిపోతుంటే అటువంటి అప్పుడు ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

శాంసంగ్ గెలాక్సీ వినియోగదారులకు వారి ఫోన్లలోని సెట్టింగ్స్ మార్చుకుంటే చాలు బ్యాటరీ బ్యాకప్ పెరుగుతుంది. ఇంతకీ ఆ సెట్టింగ్స్ ఏంటి అన్న విషయానికి వస్తే. మీ స్మార్ట్ ఫోన్ బ్యాటరీ ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే దానిని పూర్తిగా చార్జ్ చేయవద్దు. అలాగే పూర్తిగా బ్యాటరీ అయిపోనివ్వొద్దు. శాంసంగ్ గెలాక్సీ ఫోన్ల వినియోగదారులైతే దానిని కేవలం 85శాతం వరకూ మాత్రమే చార్జ్ చేయాలని శాంసంగ్ సూచిస్తుంది.అయితే ఇది మనం తరచూ మాన్యువల్ గా పర్యవేక్షించడం కష్టతరమవుతుంది. అందుకే ఫోన్లలోనే శాంసంగ్ ఒక ఆప్షన్ ను అందించింది. దీనిని ఎనేబుల్ చేసుకోవడం ద్వారా బ్యాటరీ 85 శాతం చార్జింగ్ పూర్తి కాగానే ఆటోమేటిక్ గా బ్యాటరీ చార్జింగ్ ఆగిపోతుంది. మీ శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్ సెట్టింగ్స్ లోకి వెళ్లి అందులో బ్యాటరీ ఆప్షన్ ను ఎంపిక చేసుకొని దానిలో ప్రొటెక్ట్ బ్యాటరీని ఎనేబుల్ చేయాలి. ఆ తర్వాత దానిని 85 శాతానికి లిమిట్ చేసుకోవాలి. ఫాస్ట్ చార్జింగ్ మోడ్ లో ఫోన్ విపరీతంగా వేడిని గ్రహిస్తుంది. ఫోన్ మొత్తం వేడిగా అయిపోతోంది. ఇది దీర్ఘకాలంలో బ్యాటరీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందువల్ల స్మార్ట్ ఫోన్లో ఫాస్ట్ చార్జింగ్ ను నిలివేయడం ద్వారా ఛార్జింగ్ చేసేటప్పుడు అధిక వేడిని నిరోధించవచ్చు. దీని ఫలితంగా బ్యాటరీ ఆరోగ్యాన్ని పొడిగించవచ్చు. అలాగే మీ ఫోన్ వైర్ లెస్ చార్జింగ్ సపోర్టు చేసినా అది కూడా మీ ఫోన్ మరింత వేడిగా అయిపోయేలా చేస్తుంది. దీని కోసం సెట్టింగ్స్ లోకి వెళ్లి బ్యాటరీ ఆప్షన్ లోకి వెళ్లి ఆ తర్వాత చార్జింగ్ ఆప్షన్ లోకి వెళ్లి ఫాస్ట్ చార్జింగ్ ఆప్షన్ ను నిలిపివేయాలి. అయితే ఇలా చేయడం వల్ల ఫోన్ చార్జింగ్ కు ఎక్కువ సమయం తీసుకుంటుందని మాత్రం గుర్తుంచుకోవాలి. అలాగే మీ ఫోన్ లో వినియోగించని చాలా యాప్స్ బ్యాక్ గ్రౌండ్‌లో రన్ అవుతాయి. మీరు వాటిని ఉపయోగించకపోయినా, అవి శక్తిని వినియోగించుకుంటాయి. కాబట్టి అలా ఉపయోగించని యాప్‌లను నిద్రపోయేలా ఎనేబుల్ చేయాలి. మీరు కొంతకాలంగా తెరవని యాప్‌లను స్మార్ట్ ఫోన్ విశ్లేషిస్తుంది. వాటిని స్వయంచాలకంగా నిద్రపోయేలా చేస్తుంది. అందుకోసం సెట్టింగ్స్ లోకి వెళ్లి బ్యాటరీ ఆప్షన్ ను ఎంపిక చేసుకొని బ్యాక్ గ్రౌండ్ యూసేజ్ లిమిట్ పై క్లిక్ చేసి, అన్ యూజ్డ్ యాప్స్ ను స్లీప్ లో పెట్టవచ్చు.

త్వరలోనే మార్కెట్ లోకి

రాబోతున్న ఈవీ స్కూటర్లు

దేశవ్యాప్తంగా రోజు రోజుకీ ద్విచక్ర వాహన వినియోగదారుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. దీంతో వాహన తయారీ సంస్థలు కూడా అందుకు అనుగుణంగా కొత్త కొత్త మోడల్స్ ఫీచర్స్ కలిగిన బైకులను స్కూటర్లను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి

ప్రతి ఏడాది కొత్త కొత్త బైక్ లు మార్కెట్ లోకి విడుదల అవుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే వచ్చే ఏడాది కొత్త మోడల్ ఇవి స్కూటర్లను లాంచ్ చేయనున్నారు. మరి త్వరలో మార్కెట్లోకి రాబోతున్న ఈవీ స్కూటర్లు ఏవి అన్న వివరాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం..

ఏథర్.. బెంగళూరుకు చెందిన ఈవీ తయారీ దారు ఏథర్ అందుబాటులో ఏథర్ 450 లో కొత్త మోడల్ ను ప్రవేశపెట్టనుంది. ముఖ్యంగా ప్రస్తుత 450 శ్రేణి కంటే ఎక్కువ స్థలాన్ని అందిస్తుంది. ఏథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు తరుణ్ మెహతా చేసిన ట్వీట్ ప్రకారం ఈ స్కూటర్ 2024 ప్రథమార్థంలో విడుదల అవుతుంది. ముఖ్యంగా టీవీఎస్ ఐక్యూబ్ కు పోటీగా ఈ సరికొత్త స్కూటర్ లాంచ్ చేస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సింపుల్ డాట్ వన్.. ఈ సింపుల్ ఎనర్జీ అనేది తమిళనాడులో ఉన్న మరొక స్టార్టప్ కంపెనీ. ఈ కంపెనీ రిలీజ్ చేసే సింపుల్ వన్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారీగా ప్రజాదరణ పొందాయి. ఇది ఐడీసీ పరిధి 212 కి.మీ అని కంపెనీ పేర్కొంది. కంపెనీ మొదటి స్కూటర్ లో దాదాపు 50 యూనిట్లను డెలివరీ చేసింది. ఇప్పుడు దాని రెండో ఉత్పత్తి సింపుల్ డాట్ వన్ ను మరింత సరసమైన ఆఫర్ గా విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. సింపాలే డాట్ వన్ లాంచ్ డిసెంబర్ 15న జరగనుంది. హోండా యాక్టివా ఈవీ.. టీవీఎస్, హీరో వంటి ప్రధాన స్రవంతి తయారీదారులు ఇప్పటికే ఈవీ స్పేస్‌లో ఉన్నందున హోండా ఆలస్యమైనప్పటికీ యాక్టివా చేసిన మ్యాజిక్ ను పూర్తి ఎలక్ట్రిక్ యాక్టివా లాంచ్‌తో మళ్లీ సృష్టించాలని భావిస్తోంది. 2024 ప్రారంభంలో ప్రారంభిస్తారని అంచనా వేస్తున్నారు. హోండా యాక్టివా ఎలక్ట్రిక్ పోటీ ధరలో ఉంటుంది. అయితే ఆ సమయంలో స్కూటర్ గురించి మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది. సుజుకి బర్గ్‌మాన్ ఎలక్ట్రిక్.. హోండా ఒక ఈవీ రావడంతో సుజుకి కూడా బర్గ్‌మాన్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేయనుంది. ఈ స్కూటర్ ఇప్పటికే భారతదేశంలో పరీక్షిస్తున్నట్లు గుర్తించబడింది. 2024 మొదటి అర్ధ భాగంలో లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. లాంచ్ చేసినప్పుడు సుజుకి బర్గ్‌మాన్ ఎలక్ట్రిక్ ధర రూ. 1 లక్ష షోరూమ్ ధరను కలిగి ఉంటుందని అంచనా.

అత్యంత సరసమైన ధరకే ఆపిల్ ఐఫోన్ 15 సిరీస్

ఆపిల్ ఐఫోన్లకు ఉన్న క్రేజ్ ఏ ఇతర ఫోన్లకు ఉండదు. చాలామంది ఐఫోన్ కొనాలని భావిస్తుంటారు. అత్యంత ఖరీదైన ఐఫోన్ తక్కువ ధరకు వస్తుందంటే ఎవరూ మాత్రం కొనకుండా ఉంటారు.. ఐఫోన్ లవర్స్ అయితే మాత్రం ఈ అవకాశాన్ని అసలు వదులుకోరు. ప్రస్తుతం ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో ఆపిల్ ఐఫోన్ 15 ధర భారీ తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఐఫోన్ 15 అనేది ఆపిల్ ఫ్లాగ్‌షిప్ ఐఫోన్ 15 సిరీస్‌లో చౌకైనదిగా చెప్పవచ్చు.

ఐఫోన్ 14 కన్నా తక్కువ ధరకే :

అంతేకాదు.. అత్యంత విలువైన మోడల్‌లలో ఇదొకటి. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఐఫోన్ 14 తర్వాత ఆపిల్ ఐఫోన్ 15 కూడా ఉంది. రెండు నెలల క్రితమే లాంచ్ అయిన ఐఫోన్ 15 ప్రస్తుత ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో ఐఫోన్ 14 కన్నా తక్కువ ధరకే అందుబాటులో ఉంది. భారత మార్కెట్లో లాంచ్ సమయంలో 128జీబీ స్టోరేజ్‌తో ఐఫోన్ 15 ధర రూ. 79,900 ఉండగా.. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 42,500 తగ్గింపు తర్వాత కేవలం రూ. 37,400కి మాత్రమే అందుబాటులో ఉంది.

బ్యాంకు కార్డులతో మరింత తగ్గింపు :

కొనుగోలుదారులు హెచ్‌డీఎఫ్‌సీ కార్డ్ లావాదేవీలపై రూ. 5వేల డిస్కౌంట్ పొందవచ్చు. తద్వారా ఐఫోన్ 15 ధరను రూ.74,900కి పొందవచ్చు. అదనంగా, మీ పాత స్మార్ట్‌ఫోన్ ఎక్స్ఛేంజ్ చేసుకుంటే.. ఫ్లిప్‌కార్ట్‌లో రూ. 37,500 వరకు తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్ 15 ధరను రూ. 37,400కి తగ్గించింది. అన్ని బ్యాంక్ ఆఫర్‌లు, డిస్కౌంట్‌లతో ఐఫోన్ 15ని రూ. 42,500 తగ్గింపు తర్వాత ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 37,400కి పొందవచ్చు. ఆపిల్ అధికారిక స్టోర్‌లో ఐఫోన్ 14 ధర రూ. 69,900కు కొనుగోలు చేయొచ్చు.

ఐఫోన్ 15 కెమెరా స్పెషిఫికేషన్లు, ఫీచర్లు :

గత కొన్ని సంవత్సరాలలో ఐఫోన్ అందుకున్న అతిపెద్ద అప్‌గ్రేడ్ ఐఫోన్ అంటే.. ఐఫోన్ 15 మాత్రమే.. ఇప్పటివరకు లాంచ్ అయిన అత్యంత అధునాతన ఆపిల్ ఐఫోన్‌లలో ఇదొకటి. టన్నుల కొద్దీ కొత్త ఫీచర్లతో గత ఏడాది నుంచి గణనీయమైన అప్‌గ్రేడ్ ఫోన్‌గా నిలిచింది. ఐఫోన్ 15 కొత్త 48ఎంపీ కెమెరా సెటప్, యూఎస్‌బీ-సి పోర్ట్, కొత్త చిప్‌సెట్, డైనమిక్ ఐలాండ్ ఫీచర్లు ఉన్నాయి. ఐఫోన్ 15 సిరీస్‌లో కెమెరా కొత్త జనరేషన్ ఆపిల్ ఐఫోన్లలో అతిపెద్ద అప్‌డేట్. ఐఫోన్ 15, ఆపిల్ ఐఫోన్ 14 ప్రో వంటి 48ఎంపీ ప్రైమరీ సెన్సార్‌ను పొందుతుంది. 48ఎంపీ కెమెరా 12ఎంపీ సెకండరీ సెన్సార్‌తో సపోర్ట్ చేస్తుంది.

ఐఫోన్ 15 ఎడ్జెస్ గత వెర్షన్ల మాదిరిగా ఫ్లాట్‌గా ఉండవు. కొత్త ఐఫోన్ అంచులు కొద్దిగా వంగి ఉంటాయి. పట్టుకోవాడానికి, క్యారీ చేయడానికి చాలా సులభంగా ఉంటుంది. ఇక డిజైన్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఐఫోన్ 15 డైనమిక్ ఐలాండ్‌తో స్లిమ్ బెజెల్స్, నాచ్‌లెస్ డిజైన్‌ను కలిగి ఉంది. బ్యాక్ సైడ్ ఐఫోన్ ఫ్రాస్టెడ్ గ్లాస్, కొంచెం పెద్ద కెమెరా లెన్స్‌తో వస్తుంది. ఈ ఐఫోన్ 15లో మరో గుర్తించదగిన మార్పు దిగువ అంచున యూఎస్‌బీ-సి పోర్ట్ ఉండటమే.. ఇంకెందుకు ఆలస్యం.. మీరు కూడా కొత్త ఐఫోన్ కొనేందుకు చూస్తుంటే.. ఈ డీల్ అసలు మిస్ చేసుకోవద్దు.

ఫార్ములా -4 నైట్ రేసింగ్ టికెట్ల విక్రయం ప్రారంభం

భారత్‌లో తొలిసారిగా ఫార్ములా 4 మరియు ఇండియన్ రేసింగ్ లీగ్ నైట్ రేసు చెన్నెలో జరగనుంది. డిసెంబర్ 9 మరియు 10 తేదీల్లో ఈ రేస్ జరగనుండగా.. ఇందుకు సంబంధించిన టికెట్ల విక్రయం ప్రారంభం అయింది.

చెన్నె ఫార్ములా రేసింగ్ సర్క్యూట్‌లో నిర్వహించే రేసింగ్‌లో.. ఇండియన్ ఫార్ములా 4 ఛాంపియన్‌షిప్ మరియు ఇండియన్ రేసింగ్ లీగ్‌ల నుంచి టీంలు పాల్గొంటాయి.

భారత్‌లోనే పొడవైన..! : చెన్నెలోని ఫార్ములా రేసింగ్ సర్క్యూట్ 3.5 కి.మీ పొడవుతో భారత్‌లోనే పొడవైనదిగా ఉంది. ఈ రేసింగ్ ట్రాక్ 19 కార్నర్‌లను కలిగి ఉంది. చైన్నె ఐలాండ్ గార్డెన్ గ్రౌండ్‌లో ప్రారంభమై అక్కడే ముగుస్తుంది. ఫ్లాగ్ స్టాఫ్ రోడ్, అన్నా సాలై, శివానంద సాలై మరియు నేపియర్ బ్రిడ్జ్ మీదుగా రేస్‌కార్‌లు దూసుకెళ్లనున్నాయి. ప్రతి టీం నుంచి ఒక మహిళ.. : ఈ రేసింగ్‌లో ఇండియన్ రేసింగ్ లీగ్ (IRL) ఆరు ఫ్రాంచైజీలతో రూపొందించబడుతుంది. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్, స్పీడ్ డెమన్స్ ఢిల్లీ, చెన్నె టర్బ్రైడర్స్, గాడ్‌స్పీడ్ కొచ్చి, గోవా ఏసెస్ మరియు బెంగళూరు స్పీడ్‌స్టర్స్ లీగ్ నిబంధనల ప్రకారం మొత్తం ఆరు ఫ్రాంచైజీలు తమ జట్లలో మహిళా రేసర్‌ను కలిగి ఉంటాయి. ఫార్ములా 4 నైట్ రేస్ టికెట్ ధర: చెన్నెలో నైట్ రేస్ టిక్కెట్లు తాజాగా Paytmలో తెరవబడ్డాయి.¯ మరియు ప్రేక్షకుల కోసం సీటింగ్ ప్రాంతాలను 4 విభాగాలను విభజించారు. గ్రాండ్ స్టాండ్‌లు (8), ప్రీమియం స్టాండ్, గోల్ లాంజ్ మరియు ప్లాటినం లాంజ్‌లుగా విభజించారు. గ్రాండ్ స్టాండ్‌లు 2,4,5 కోసం రూ.2125 ధర చెల్లించి టికెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రీమియం స్టాండ్‌లోని టికెట్ల కోసం రూ.5449 చెల్లించాల్సి

భువనేశ్వర్ కుమార్‌ను ఎంపిక చేయండి

టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్

ఆసియా కప్ 2025 బరిలోకి దిగే భారత జట్టును మంగళవారం ప్రకటించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీ కోసం భారత జట్టు ఎంపికపై అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ కసరత్తులు చేస్తోంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడంతో ఏ ఆటగాళ్లకు అవకాశం దక్కుతుందా? అనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.జస్‌ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్‌లను ఎంపిక చేయాలని కొందరంటే.. మరికొందరు వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ నేపథ్యంలో విశ్రాంతి ఇవ్వాలని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్‌లో సత్తా చాటిన శ్రేయస్ అయ్యర్, సాయి సుదర్శన్‌లను ఎంపిక చేయాలని మరికొందరు కోరుతున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్.. భువనేశ్వర్ కుమార్‌ను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భువనేశ్వర్ కుమార్ మెరుగైన ప్రదర్శన చేశాడని గుర్తు చేశాడు.'ఆసియా కప్ జట్టులోకి భువనేశ్వర్ కుమార్ తీసుకోవాలి. ఎందుకంటే అతను అద్భుతంగా రాణిస్తున్నాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో అతని విఫలమైనప్పటికీ అంతకు ముందు తర్వాత మెరుగ్గా రాణించాడు. ఆ సెమీఫైనల్ తర్వాత భువనేశ్వర్ కుమార్ మళ్లీ టీమిండియాకు ఆడలేదు. కానీ ఐపీఎల్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సెలెక్టర్లు అతన్ని ఎందుకు పట్టించుకోవడం లేదో నాకు అర్థం కావడం లేదు. కొత్త బంతితో భువీ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. అతని బౌలింగ్‌ను సీరియస్‌గా చూడాలి. అప్పుడే అతని సామర్థ్యం అర్థమవుతుంది.'అని శ్రీకాంత్ చెప్పుకొచ్చారు.టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో చివరిసారిగా భారత్ తరఫున ఆడిన భువనేశ్వర్ కుమార్..ఇప్పటి వరకు 87 మ్యాచ్‌ల్లో 6.96 ఎకానమీతో 90 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున 14 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ తరఫున జరిగిన ఫైనల్లో 38 పరుగులిచ్చి రెండు కీలకమైన వికెట్లు తీసాడు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో 190 మ్యాచ్‌లు ఆడి 198 వికెట్లు తీసాడు. అతని రికార్డ్స్‌ను గుర్తు చేసిన క్రిష్ శ్రీకాంత్.. భారత జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆసియా కప్ 2025లో ప్రసిధ్ కృష్ణ కంటే సిరాజ్‌కే చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని శ్రీకాంత్ అన్నారు. 'జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఖచ్చితంగా జట్టులో ఉంటారు. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ కంటే సిరాజ్‌కే చోటు దక్కుతుందనేది నా నమ్మకం. సిరాజ్‌కు పోరాడే తత్వం ఉంది.

టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి

గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు.
ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు.ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు.

చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్దూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేడు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు.హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉన్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.

టీమ్‌ఇండియా మ్యాచ్‌లకు ఫుల్ డిమాండ్

2025 ఆసియా కప్‌పైనే ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభం కానుంది. టీమ్‌ఇండియా హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. సెప్టెంబర్ 10న యూఏఈతో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. టీ20 ఫార్మాట్లో జరగనున్న ఈ టోర్నీ కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భారత్ మ్యాచ్‌లకు అత్యంత ఆదరణ దక్కనుంది.2031 వరకు ఆసియా కప్ ప్రసార హక్కులను, ప్రముఖ స్ట్రీమ్స్ నెట్‌వర్క్ సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా 170 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. దీంతో ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లన్నీ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టెలికాస్ట్ కానున్నాయి. ఇక డిజిటల్‌లో సోనీస్పోర్ట్స్ లో లైవ్ స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో టోర్నీ గురించి ఓ ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ ఆసియా కప్‌లోని మ్యాచ్‌లకు కోట్లలో వ్యూస్ రావడం పక్కా. టీమ్‌ఇండియా లీగ్, సూపర్ 4తో కలిపి ఆరు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంది. అందుకే ప్రసారకర్తగా వ్యవహరిస్తున్న సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ భారత్ మ్యాచ్‌లతో భారీ ఆదాయం సమకూర్చుకునే ప్లాన్ చేస్తుందట! ఈ నేపథ్యంలోనే టీమ్‌ఇండియా మ్యాచ్‌లకు అడ్వర్టైజ్‌మెంట్‌కు భారీ రేటు నిర్ణయించినట్లు తెలుస్తోంది. 10 సెకన్ల యాడ్‌కు రూ.14 నుంచి రూ.16 లక్షలుగా ధర నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఇందులో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కూడా ఉండడం మరో హైలైట్.ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 14న భారత్- పాకస్థాన్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే సూపర్ 4లోనూ ఈ రెండు జట్లు తలపడే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాక్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమ్‌ఇండియా లెజెండ్స్ జట్టు నిరాకరించింది. ఈ మ్యాచ్‌ను బాయ్‌కట్ చేసింది. దీంతో ఈ టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్‌పై సస్పెన్స్ కొనసాగుతోంది. కానీ, ఒకవేళ ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉంటే మాత్రం, ప్రసారకర్తలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. క్రికెట్‌లో భారత్ - పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లకు భారీ రెస్పాన్స్ ఉంటుంది. 2023 ఆసియా కప్‌లో పాక్- భారత్ మ్యాచ్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఓ సమయంలో 2.8 కోట్ల వ్యూస్ వచ్చాయి. క్రికెట్ మ్యాచ్‌కు అత్యధిక వ్యూస్ వచ్చిన అదికొద్ది మ్యాచ్‌ల్లో ఇది ఒకటి. ఈ క్రమంలోనే ఈసారి కూడా పాత రికార్డులు బద్దలయ్యే ఛాన్స్ ఉంది.

తలనొప్పిగా మారిన భారత జట్టు ఎంపిక

ఆసియా కప్ 2025 నేపథ్యంలో భారత జట్టు ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. సీనియర్ ఆటగాళ్లు, ఐపీఎల్ స్టార్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎవర్ని ఎంపిక చేయాలి? మరెవర్ని పక్కనపెట్టాలనే విషయాన్ని అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ తేల్చుకోలేకపోతుంది. ఒక్కో ప్లేస్‌కు ముగ్గురు నుంచి నలుగురు ఆటగాళ్లు పోటీ పడుతున్నారు.ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా బ్యాటర్‌గా దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్.. గతేడాదిగా టీమిండియా టీ20 జట్టులో లేడు. ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై మెరుగైన ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అతన్ని తీసుకోవాలా? లేదా? అనే విషయంపై అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ మల్లగుల్లాలు పడుతోంది. అతనితో పాటు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌ల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.మంగళవారం ముంబై వేదికగా ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టును సెలెక్షన్ కమిటీ ప్రకటించే అవకాశం ఉంది. 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంది. అయితే తాజా సమాచారం ప్రకారం 15వ ఆటగాడి ప్లేస్ కోసం శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్ మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కెప్టెన్‌గా బ్యాటర్‌గా సత్తా చాటి 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. దాంతో అయ్యర్‌ను తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అంతేకాకుండా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఒత్తిడిని తట్టుకోవాలంటే అనుభవం కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉండాలనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు రింకూ సింగ్ ఫినిషర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు.చివర్లో తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడం అతని స్పెషాలిటీ. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు అతను ఆడిన చివరి అంతర్జాతీయ టీ20ల్లో తీవ్రంగా నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా జట్టుకు అడ్వాంటేజ్‌గా మారనున్నాడు. ఇప్పటికే భారత్ తరఫున అతను సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో అతను అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. మరీ సెలెక్టర్లు ఎవర్ని ఎంపిక చేస్తారో చూడాలి.

పేలవ ఫామ్ కారణంగానే బాబర్ ఆజామ్‌ను తప్పించాం

ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన పాకిస్థాన్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు అయిన బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లకు చోటు దక్కలేదు. 17 మంది సభ్యులతో కూడిన పాకిస్థాన్ జట్టును ఆదేశ సెలెక్టర్లు ఆదివారం ప్రకటించారు. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లతో పాటు నసీమ్ షాకు కూడా చోటు దక్కలేదు. ఆల్‌రౌండర్ సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాకిస్థాన్ ఆసియా కప్ 2025 బరిలోకి దిగుతోంది. సెప్టెంబర్ 9 నుంచి యూఈఏ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ 2025 ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌పై వేటు వేయడం ఆ దేశ అభిమానులతో పాటు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. బాబర్ ఆజామ్ గతేడాదిగా ఒక్క టీ20 మ్యాచ్ ఆడలేదు. బాబర్ ఆజామ్‌ను తప్పించడానికి గల కారణాన్ని ఆ జట్టు వైట్ బాల్ ఫార్మాట్ హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ తెలిపాడు. జిడ్డు బ్యాటింగ్‌తో పాటు పేలవ ఫామ్ కారణంగానే బాబర్ ఆజామ్‌ను తప్పించినట్లు పేర్కొన్నాడు. బాబర్ ఆజామ్ అద్భుతమైన ఆటగాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ తన బ్యాటింగ్‌లో చాలా లోపాలు ఉన్నాయి. వాటిని సరిచేసుకోవాల్సిన అవసరం బాబర్ ఆజామ్‌కు ఉంది. ముఖ్యంగా స్పిన్ బౌలర్లను ఎదుర్కోవడంలో బాబర్ ఆజామ్ తడబడుతున్నాడు. అంతేకాకుండా అతని స్ట్రైక్‌రేట్ కూడా చాలా తక్కువగా ఉంది. టీ20ల్లో స్ట్రైక్ రేట్ చాలా కీలకం. అతను చాలా మెరుగ్వాలి. కఠినంగా ట్రైన్ అవ్వాలి. అతను కూడా బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకోవడంపై ఫోకస్ పెట్టాడు.ఆస్ట్రేలియా వేదికగా జరిగే బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాడు. ఆ టోర్నీ అతని ఆట మెరుగుపడేందుకు సహాయపడుతుంది. ఆసియా కప్‌కు ఎంపికైన పాకిస్థాన్ జట్టులో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఉన్నారు. ముఖ్యంగా ఫర్హాన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. గత మూడు మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. టీ20ల్లో విజయం సాధించాలంటే రన్ రేట్ కీలకం. భారీ లక్ష్యాన్ని నమోదు చేస్తేనే మ్యాచ్ గెలవగలం'అని మైక్ హెస్సెన్ చెప్పుకొచ్చారు.

మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం

శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు

అన్ని ఫార్మాట్లకూ సరిపోయే ఆటతీరుతో, సవాళ్లను దాటే ధైర్యంతో, అలరించే షాట్లతో 'విరాట్ తర్వాత ఎవరు?' అనే ప్రశ్నకు తానే సమాధానం చెబుతున్నాడు ఈ పంజాబీ యువ సంచలనం శుభ్‌మన్ గిల్. తాజాగా ఇంగ్లాండ్‌పై జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా కూడా అదరగొట్టాడు. తన ప్రయాణం, తన కలల గురించి చెప్పుకున్న ముచ్చట్లు ఇవే.'మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం. నిజానికి ఆయనకే క్రికెటర్ కావాలనేది కల. కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా సాధ్యం కాలేదు. ఆ కలను నా ద్వారా నెరవేర్చుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఒకసారి మ్యాచ్ చూసేందుకు నేను నాన్నతో కలిసి మొహాలీ వెళ్లాను. అక్కడి స్టేడియం వాతావరణం చూసిన తర్వాత, 'నా బిడ్డ ఇక్కడే క్రికెట్ నేర్చుకోవాలి' అని అనుకున్నారు నాన్న. ఆ తర్వాత మేమంతా మొహాలీకి మారిపోయాం 'చదువుకుంటూనే మొహాలీ క్రికెట్ అసోసియేషన్ అకాడమీలో చేరాను. ప్రతి రోజు ఉదయం నాలుగు గంటలకు లేచి అకాడమీకి వెళ్లేవాడిని. రెండు గంటల ప్రాక్టీస్ చేసి స్కూల్‌కి వెళ్ళేవాడిని. స్కూల్ నుంచి వచ్చాక మధ్యాహ్నం నాన్న పర్యవేక్షణలో ఒక గంట సాయంత్రం మళ్లీ మూడు గంటలు అకాడమీలో కఠినమైన ప్రాక్టీస్ చేసేవాడిని. అదే నా ఆటతీరుకు పునాది"నా ఆట ఎప్పుడూ నాకంటే పెద్దవాళ్లతోనే ప్రారంభమైంది. పదకొండేళ్లకే అండర్%-%16 జట్టులోకి పదహారేళ్లకే అండర్%-%19 జట్టులోకి ఎంపికయ్యా. ఈ ప్రయాణం నాకు కొత్త సవాళ్లు విసిరింది అదే నన్ను మెంటల్‌గా, టెక్నికల్‌గా తీర్చిదిద్దింది"2018లో జరిగిన అండర్%-%19 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాను. అదే నా కెరీర్‌కి టర్నింగ్ పాయింట్. అప్పుడే ఐపీఎల్ వేలం జరగ్గా కోల్‌కతా జట్టు నన్ను రూ.1.8 కోట్లకు కొనుగోలు చేసింది' 'ఆ తర్వాత 2019లో భారత్ వన్డే జట్టులోకి ఎంపికయ్యా. 2020 చివర్లో టెస్టుల్లో కూడా నా డెబ్యూ జరిగింది. అలా ఒక్కో మెట్టుగా నా క్రికెట్ ప్రయాణం ముందుకు సాగింది' 'గెలుపులో మాకంటే ఎక్కువ సంతోషపడేది. ఓటమిలో మాకంటే ఎక్కువ బాధపడేది మా అమ్మే. ఆమె రియాక్షన్ చూసి నాకు ఆటలో మోటివేషన్ రెట్టింపవుతుంది. ఇక మా అక్క సంగతి వేరే. ఆమె నా బెస్ట్ ఫ్రెండ్. నా సీక్రెట్స్ అన్నీ ఆమెకే తెలుసు. 'సాధారణంగా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ జెర్సీ నంబర్స్ కోరుకుంటారు. కానీ నాకు మాత్రం డబుల్ డిజిట్ 77 వచ్చింది. అండర్%-%19 వరల్డ్‌కప్‌లో నేను నంబర్ 7 జెర్సీ కావాలని అడిగాను. అప్పటికే ఆ నంబర్ వేరొకరికి ఇచ్చేశారు. అప్పుడు నేను 77 ఎంచుకున్నాను. రెండు సెవెన్స్ (77) అది కూడా నా లక్కీ నెంబర్ అయిపోయింది' 'ఇంట్లో వాళ్లు నన్ను 'కాకా' అని పిలుస్తారు. (పంజాబీలో దానికి 'బేబీ' అని అర్థం. మన తెలుగులో బుజ్జీ, చిన్నీ అన్నట్టే). అభిమానులకైతే నేను 'ప్రిన్స్'. 'నా బెస్ట్ ఫ్రెండ్ ఇషాన్ కిషన్. ఫుడ్‌లో నాకు సుషీ, ఆలూ పరాఠా చాలా ఇష్టం"చిన్నప్పుడు నాకు బ్యాట్, బాల్ తప్ప వేరే బొమ్మలు కావలసిన అవసరమే ఉండేది కాదు. అవే నా తోడు. నిద్రపోయేటప్పుడుకూడా వాటిని నా పక్కన పెట్టుకునేవాడిని. నా ఆ క్రేజ్ చూసిన నాన్న మా పొలంలోనే ఒక చిన్న గ్రౌండ్ సిద్ధం చేశారు. ఊరిలోని పిల్లల్ని పిలిచి, నన్ను ఔట్ చేస్తే రూ.100 ఇస్తానని చెప్పేవారు. అప్పట్లో డబ్బులు పోకూడదనే ఉత్సాహంతో వికెట్ కాపాడుకునే నైపుణ్యం నేర్చుకున్నాను. అదే నన్ను ఇక్కడిదాకా తీసుకొచ్చింది. అందుకే నాన్నే నా తొలి గురువు అని ఎప్పుడూ చెప్పుకుంటుంటా. ఇప్పటికీ మ్యాచ్ అయిపోయాక ముందుగా ఫోన్ చేసే వ్యక్తి మా నాన్నే'నాకు మొదటి నుంచీ అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉంది. అదే నాకు టీమ్‌లో ఒక బలం. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు రెండు సీజన్ల పాటు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఇప్పుడు నాకు చాలా ఉపయోగపడుతోంది. కానీ, బీసీసీఐ నా పేరును టెస్టు కెప్టెన్‌గా ప్రకటించగానే 'విదేశాల్లో ఏ రికార్డు లేకుండా ఎలా ఎంపిక చేశారు?' అంటూ చాలా విమర్శలు వచ్చాయి. అయితే సారథిగా నా తొలి టెస్టులోనే మెరుగైన ప్రదర్శన ఇవ్వగానే అందరికీ నా సామర్థ్యంపై నమ్మకం పెరిగింది. ఇక దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ %-% వాళ్లిద్దరి నైపుణ్యాలు నాలో ఉన్నాయని చెబుతుండటం నాకు మరింత బలాన్నిచ్చింది. అది నాకు మోటివేషన్ కూడా అయిందని అన్నారు.

పరదా నా కెరీర్ లో బెస్ట్ ఫిల్మ్. ఆగస్ట్ 22న సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ కూడా ఇదే మాట చెప్తారనే నమ్మకం ఉంది

ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్

సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాగ్ మయూర్ ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. డైరెక్టర్ ప్రవీణ్ గారు చాలా ప్యాషన్ తో ఈ సినిమా తీశారు. ఆయన ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తారు. నిర్మాతలు విజయ్ శ్రీధర్ గారు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ సినిమాని బలంగా నమ్మి ఎక్కడ రాజీ పడకుండా చాలా అద్భుతంగా నిర్మించారు. చిరంజీవి గారి బర్త్డే ఆగస్టు 22 నఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. దర్శనకి తెలుగు ఇండస్ట్రీకి వెల్కమ్ చెప్తున్నాను. దర్శన ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. ఒక తెలుగు అమ్మాయిలాగే డైలాగ్స్ అన్నీ నేర్చుకుంది. సంగీత గారు ఈ సినిమాకి మరో బిగ్ పిల్లర్. అందరూ రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన నటీనటులకు టెక్నీషియన్స్ కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నా కెరీర్ లోనే బెస్ట్ ఫిలిం పరదా. ఆగస్టు 22 మీరు కూడా అదే చెప్తారని నమ్మకం నాకుంది. మీరు సినిమా చూడండి. నచ్చితే ఫ్రెండ్స్ కి సజెస్ట్ చేయండి. రివ్యూస్ చూసే థియేటర్స్ కి వెళ్ళండి. మీకు తప్పకుండా సినిమా నచ్చుతుంది. అందరికీ థాంక్యు.

దర్శన రాజేంద్రన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. పరదా చాలా స్పెషల్ ఫిలిం. ఆగస్టు 22న తప్పకుండా ఈ సినిమా చూడండి. ఒక మ్యాజిక్ ని ఎక్స్పీరియన్స్ చేస్తారు. అనుపమ స్క్రీన్ పై గ్రేట్ మ్యాజిక్ చేస్తుంది. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. మీకు చాలా గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. పరదా చాలా మంచి ఫిలిం. తెలుగులో విమెన్ సెంట్రిక్ ఫిలిమ్స్ చాలా తక్కువగా వస్తాయి . ఈ సినిమా సక్సెస్ అయితే ఇలాంటి మరెన్నో సినిమాలు వస్తాయి. అనుపమ కూడా పెద్ద స్టార్. మీరందరూ కూడా ఫ్యామిలీతో కలిసి వెళ్లి ఈ సినిమా చూడండి. అనుపమ సంగీత దర్శన ఇలా అద్భుతమైన పెర్ఫార్మన్స్ తో ఈ సినిమా తీయడం జరిగింది. ఈ సినిమా డబ్బులు వస్తే మిగతా ప్రొడ్యూసర్స్ కి ఒక మంచి హోప్ ని ఇస్తుందని భావిస్తున్నాను. పరదా సినిమా మలయాళం లో బ్లాక్ బస్టర్ అవ్వాలి. మన తెలుగు సినిమా మలయాళం లో బ్లాక్ బస్టర్ అవ్వాలి. అది నా కోరిక. మనం కూడా కంటెంట్ సినిమాలు చేయగలం. ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ఫుల్ కావాలని కోరుకుంటున్నాను.

సినిమా మీకు నచ్చితే అందరూ కూడా నా కోసం ఒక్క ట్వీట్ చేయాలని కోరుకుంటున్నాను. మీ ట్వీట్ మాకు చాలా ఇంపార్టెంట్. ఈ సినిమాకి మొదటి పది నిమిషాలు చాలా ఇంపార్టెంట్. అందుకే ఎవరూ కూడా బిగినింగ్ ని మిస్ అవ్వకూడదని కోరుకుంటున్నాను. ఆగస్టు 22 మన మెగాస్టార్ చిరంజీవి గారి బర్త్ డే. అంతకంటే రెండు రోజులు ముందే ప్రివ్యూస్ వుంటాయి. రివ్యూస్ చూసే మీరు సినిమాకి వెళ్ళండి. అందరికీ థాంక్యు'అన్నారు

ప్రొడ్యూసర్ విజయ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. పరదా ఆగస్టు 22న రిలీజ్ అవుతుంది. మన అనుపమకి పెద్ద హిట్ ఇద్దాం. మన దర్శననికి గ్రాండ్ వెల్కమ్ చెబుదాం. నాకు 100% నమ్మకం ఉంది. ఈ సినిమా కంటెంట్ మీ అందరికీ నచ్చుతుంది. మా టెక్నీషియన్స్ యాక్టర్స్ అద్భుతంగా పనిచేశారు .అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

ప్రొడ్యూసర్ శ్రీధర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కార. పరదా ఆగస్టు 22న రిలీజ్ అవుతుంది. ఇది రెండేళ్ల ప్రయాణం. మా సినిమాకి టెక్నీషియన్లు నటీనటులు అందరూ అద్భుతంగా పనిచేశారు. ఈ సినిమా ఎవరిని కూడా డిసప్పాయింట్ చేయదు. ఈ సినిమా మీ అందరినీ అన్ని రకాలుగా అల్లరిస్తుంది. ఈ సినిమా కోసం అనుపమ గారు అందిస్తున్న సహాయ సహకారాలు మేము మర్చిపోలేము. ఈ కంటెంట్ నమ్మి సినిమా చేసిన దర్శన రాజేంద్ర గారికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమా చూసిన తర్వాత ఆమెని మన తెలుగింటి అమ్మాయి అనుకుంటారు. అలాగే సంగీత గారు కూడా అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. విజయ్ గారి నాన్నగారు సుకుమార్ గారు ఇటీవలే అకాల మరణం చెందారు. ఆయన కొడుకు కష్టాన్ని చూశారుగాని సాధించబోయే విజయాన్ని చూడలేకపోయారు. ఆయన ఆశీర్వాదాలు ఎప్పటికీ ఉంటాయి. పరదా సాధించబోయే విజయాన్ని ఆయనకే అంకితం చేస్తున్నాం. తప్పకుండా ఈ సినిమా అందరూ చూడండి. మీ ఫ్రెండ్స్ కి చూపించండి. ఇది పది సంవత్సరాలు పాటు మాట్లాడుకునే సినిమా అవుతుంది.

రాగ్ మయూర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమా బండితో నన్ను అందరికీ పరిచయం చేసిన ప్రవీణ్ కి ముందుగా థాంక్యూ. పరదా సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. విమెన్ పవర్ చూపించే సినిమాలు అంటే నాకు చాలా ఇష్టం. ఈ సినిమాలో అనుపమ గారితో కలిసి నటించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మంచి లవ్ సీన్స్ ఉన్నాయి. ఆ సీన్ చూసి మీరు కూడా లవ్ లో పడతారు. దర్శన నాకు ఎప్పటినుంచో ఫ్రెండ్. ఫైనల్ గా పర్ఫెక్ట్ ఫిలింతో తెలుగులోకి వస్తుంది. ఆగస్టు 22 సినిమా రిలీజ్ అవుతుంది. మీ అందరికీ నచ్చుతుంది'. మూవీ యూనిట్ అంతా పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.

ఆగస్ట్ 29న భారీ ఎత్తున రిలీజ్ కాబోతోన్న 'త్రిబాణధారి బార్బరిక్'

ఓ సినిమాను తెరకెక్కించడం కంటే సరైన రిలీజ్ టైం, కావాల్సినన్ని థియేటర్లను బ్లాక్ చేసుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకు వెళ్లడమే గొప్ప విషయం. సరైన రిలీజ్ డేట్ దొరికి.. అనుకునన్ని థియేటర్లు లభిస్తే.. భారీ రిలీజ్ దక్కితే ఆ చిత్రానికి విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే మంచి రిలీజ్ డేట్ కోసం చూసిన 'త్రిబాణధారి బార్బరిక్' టీం మూవీని ఆగస్ట్ 29న భారీ ఎత్తున విడుదల చేయనుంది.

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రను పోషించగా.. వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు కీలక పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ట్రైలర్ ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. విజువల్స్, ఆర్ ఆర్ ఇలా అన్నీ కూడా ఆకట్టుకున్నాయి. మోహన్ శ్రీవత్స మేకింగ్, ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం ఇప్పటికే అందరిలోనూ ఆసక్తి పెంచేసింది. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి మొదటి ప్రాజెక్ట్ అయినా కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించారు. ఇక ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల అయిన పాటలు అయితే శ్రోతల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. మరీ ముఖ్యంగా ఈ చిత్రానికి కుశేందర్ రమేష్ రెడ్డి అందించిన విజువల్స్ అందరినీ ఆశ్చర్య పరిచేలా ఉన్నాయి. బార్బరిక్ కాన్సెప్ట్ ఇప్పటికే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషన్స్ చేస్తూ సినిమాను జనాల్లోకి తీసుకెళ్తున్నారు.

'త్రిబాణధారి బార్బరిక్' మూవీ ఆగస్ట్ 22న విడుదల కావాల్సి ఉంది. కానీ సరైన రిలీజ్ డేట్, కావాల్సినన్నీ థియేటర్లు లభించడం కోసం ఆగస్ట్ 29కి వాయిదా వేశారు. ఇక ఈ 'త్రిబాణధారి బార్బరిక్' మూవీ ఆగస్ట్ 29న గ్రాండ్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌసెస్ కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్, "మంజుమ్మెల్ బాయ్స్" ఫేం డైరెక్టర్ చిదంబరం కాంబో మూవీ "బాలన్" ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా మలయాళంలో ఓ హ్యూజ్ మూవీని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి "ఆవేశం" ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్ తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి "బాలన్" అనే టైటిల్ ఖరారు చేసి, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. తొలి షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభించారు. ఈ చిత్రంతో మలయాళ చిత్ర పరిశ్రమ లోకి కేవీఎన్ ప్రొడక్షన్స్ అడుగుపెడుతోంది. తెస్పియన్ ఫిలింస్ తో కలిసి తాము ఈ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నామని, రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించామని సోషల్ మీడియా పోస్ట్ ద్వారా కేవీఎన్ ప్రొడక్షన్స్ పేర్కొంది. "బాలన్" చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మూవీ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

ఆనందం, ఆహ్లాదం కలిపిన వైభోగం... అసలైన ప్రతిభకు పట్టాభిషేకం..

అంగరంగ వైభవంగా జరిగిన 24వ సంతోషం సౌత్ ఇండియన్ అవార్డ్స్ కార్యక్రమం. సినీ పెద్దల మధ్య, సినీ ప్రేమికుల మధ్య ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారు, లెజెండరీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ గారు, మురళీ మోహన్, ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్, డా. మోహన్ బాబు మంచు, విష్ణు మంచు, మాలశ్రీ, బాబు మోహన్ గారు, మొదలైన వారు హాజరయ్యారు.

వైజయంతి మూవీస్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ గారికి ఘన సన్మానం చేయడం జరిగింది. అనంతరం దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారి చేతుల మీదుగా అవార్డ్స్ ప్రదానం చేయడం జరిగింది. అలాగే డా. మోహన్ బాబు మంచు, విష్ణు మంచు కూడా లెజెండ్రీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. అంతేకాకుండా మంచు మూడో తరం అవ్రామ్, తన తాత (డా. మోహన్ బాబు మంచు) చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వీరితో పాటు కోట శ్రీనివాస్ స్మారక అవార్డు బాబు మోహన్ గారు అందుకున్నారు. ఇటీవలే పాటల రచయితగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భాస్కర్ బట్ల రవికుమార్ కు కూడా ఘన సన్మానం జరిగింది., అనంత శ్రీరామ్, (కన్నడ) ఆరాధన రామ్, మాలాశ్రీ గారి కుమార్తె (తమిళం) నిధిలం స్వామినాథన్ గార్లు మురళీ మోహన్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. నటుడు అజయ్ ఘోష్, నటి శరణ్య ప్రదీప్, సింగర్ కీర్తన శర్మ, డాన్స్ మాస్టర్ విజయ్ పొలంకి, హీరో చంద్ర హాస్, సినిమాటోగ్రాఫర్ విశ్వాస్ డేనియల్, సతీష్ రెడ్డి, డైరెక్టర్ యాదు వంశీ, మధుప్రియా, హీరో శివాజీ, డైలాగ్ రైటర్ ఆకెల్ల శివప్రసాద్, 7 హిల్స్ ప్రొడ్యూసర్ సతీష్, రేవు మూవీ ప్రొడ్యూసర్ మురళీ గింజుపల్లి మొదలైన వారు బాబు మోహన్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు.

అంతేకాకుండా ఓటిటి విభాగంలో సిరీస్ నైన్టీస్ (ETV Win), హాసన్ (నైన్టీస్), రోహన్ రాయ్ (నైన్టీస్), నటి జోర్దార్ సుజాత వంటి వారు మురళీ మోహన్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అక్టోబర్ 10న రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన 'శశివదనే' భారీ ఎత్తున విడుదల

రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ బ్యానర్ల మీద అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల నిర్మించిన చిత్రం 'శశివదనే'. ఈ మూవీకి సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఫీల్ గుడ్ వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కించిన 'శశివదనే' చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు సోమవారం నాడు ప్రకటించారు.

'శశివదనే' చిత్రాన్ని దసరా సీజన్‌లో అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నట్టుగా నిర్మాతలు ప్రకటించారు. ఈ మూవీకి శ్రీ సాయి కుమార్ దారా అందించిన విజువల్స్, శరవణ వాసుదేవన్ ఇచ్చిన సంగీతం ప్రధాన ఆకర్షణ కానున్నాయి. ఓ అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్, మ్యూజిక్ ఎంత ప్రాముఖ్యం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'శశివదనే' మూవీని మేకర్స్ ఓ దృశ్యకావ్యంగా మలిచారు. ఈ సినిమాకు అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం మేజర్ అస్సెట్ కానుంది.

రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన ఈ చిత్రంలో శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు నటించారు. ఈ మూవీకి ఎడిటర్‌గా గ్యారీ బీహెచ్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా గౌరీ నాయుడు, కొరియోగ్రాఫర్‌గా జేడీ మాస్టర్ పని చేశారు. అక్టోబర్ 10న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది.

క్రంచిరోల్ మరియు సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ – "డీమన్ స్లేయర్

కిమెట్సు నో యైబా – ఇన్ఫినిటీ క్యాసిల్" తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు

క్రంచిరోల్ మరియు సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ



ఎపిక్ ట్రైలజీ యొక్క మొదటి చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో 2025 సెప్టెంబర్ 12న విడుదల అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా యానిమేకు ఒక బెంచ్ మార్క్ అయిన క్రంచిరోల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా – ఇన్ఫినిటీ క్యాసిల్" తమిళ, తెలుగు ట్రైలర్లను రిలీజ్ చేసింది. ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క ఫస్ట్ పార్ట్ ని భారతదేశంలో 2025 సెప్టెంబర్ 12న ప్రత్యేకంగా థియేటర్లలో మాత్రమే విడుదల అవుతుంది. ఇందులో IMAX, ఇంకా ప్రీమియం లార్జ్ ఫార్మాట్‌లలో కూడా రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా జపనీస్‌లో ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో డబ్బింగ్ చేశారు.

కథ విషయానికి వస్తే : టాంజిరో కామాడో అనే పిల్లోడి ఫ్యామిలీని ఒక రాక్షసుడు చంపేస్తాడు. అతని చెల్లెలు నెజుకో రాక్షసిగా మారుతుంది. ఆమెను మళ్లీ మాములు మనిషిలా తిరిగి మార్చాలనే సంకల్పంతో టాంజిరో డీమన్ స్లేయర్ కార్ప్స్లో చేరతాడు. ఈ సిరీస్, మనుషులు, రాక్షసుల మధ్య జరిగే విషాదగాథ, interesting కత్తి యుద్ధాలు, ఆకట్టుకునే కారక్టర్స్, కామెడీ సీన్స్ తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తుంది.

ఈ సినిమా మొత్తం త్రీ పార్ట్స్ లో రానుంది : ఈ త్రీ పార్ట్స్ సినిమాటిక్ మూవీ, అత్యంత ప్రజాదరణ పొందిన అవార్డు గెలుచుకున్న షోనెన్ యానిమే సిరీస్ యొక్క లాస్ట్ ఆర్క్ గా నిలుస్తుంది. ఈ చిత్రాన్ని జపాన్ మరియు కొన్ని ఆసియా దేశాల్లో తప్ప, ప్రపంచవ్యాప్తంగా క్రంచిరోల్ మరియు సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ వాళ్ళు రిలీజ్ చేయనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756